MANAPRAGATHI NEWS CHANNEL

RNI-TEL/2014/56375

జిల్లా ప్రగతి

# మన ప్రగతి

ప్రతి అక్షరం ప్రగతి కోసం

...తెలుగు జాతీయ దిన పత్రిక

విలేకరులు కావలెను

పాఠకుల ప్రజాధరణ పొందుతున్న మన ప్రగతి తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు

స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ, మండల విలేకరులు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత

సంప్రదించండి :

మేదరబోయిన శ్రీనివాస్ (ఎడిటర్) M.A., B.Ed.

సెల్ : 8341423389, 6281163825

Published from hyderabad, circulated to hyderabad, nalgonda, khammam, Rangareddy, Waramgal, Amaravathi,kadapa,kurnool,

హైదరాబాద్ సంపుటి:11 సంచిక:269 శుక్రవారం 13 జూన్ 25 పేజీలు:12 వెల:5 సంపాదకులు: మేదరబోయిన శ్రీనివాస్

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం
- మృతుల్లో మాజీ సీఎం విజయ్ రూపానీ
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా



మన ప్రగతి న్యూస్ గాంధీనగర్,

మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళు_ండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు.

మిగతా 2వ పేజిలో..



## విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు

**మృత్యుంజయుడిగా బయటపడ్డ రమశ్ కుమార్**

మిగతా 2వ పేజిలో..

## విమాన ప్రమాదం.. మోడీ దిగ్భ్రాంతి

**కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా**

**తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం**

న్యూఢిల్లీ,గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక

మిగతా 2వ పేజిలో..

## కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

- బిజెపి,రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే
- మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు
- ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



మన ప్రగతి న్యూస్ హైదరాబాద్,

గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గురి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ- చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజామాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు.

స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని

మిగతా 2వ పేజిలో..

## ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



మన ప్రగతి న్యూస్ హైదరాబాద్,

దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తు న్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఎ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. - టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్క్‌ల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో

మిగతా 2వ పేజిలో..

## కూతురు కోసం లండన్ బయలేదరిన రూపానీ

**అంతలోనే విమాన ప్రమాదంలో మృత్యువాత**

**ఘటనపై సర్వత్రా దిగ్భ్రాంతి**



మన ప్రగతి అహ్మదాబాద్,

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఈ జాబితాలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగీస్, ఒకరు కెనడియన్, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. ఈ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం

మిగతా 2వ పేజిలో..

## విమాన దుర్ఘటన మహా విషాదం

- ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
- దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు
- కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



మన ప్రగతి న్యూస్ అహ్మదాబాద్,

అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు-చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

- వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు మృత్యువాత

**ఆదిలాబాద్,** ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్పవేరు ప్రాంతాలో పిడుగపాటు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందారు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది.

RNI-TEL/2014/56375
మన ప్రగతి
తెలుగు జాతీయ దిన పత్రిక
శుక్రవారం
13.06.2025

# ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

➢ మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,‘ అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

## క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

### తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు

మేడ్చెల్ :మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పరిధిలోని అరుంధతి నగర్ లో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. మృతి చెందిన చిన్నారులు దుర్గా ప్రసాద్ (11), సుబ్రహ్మణ్యం(8)గా గుర్తించారు పోలీసులు. చిన్నారులు అరుంధతి నగర్ లో వుండే బంధువుల ఇంటికి వచ్చారు. నిన్న మధ్యాహ్నం ఇంటి నుంచి ఆడుకునేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి శవాలుగా తేలడంతో తీవ్ర విషాదం చోటు-చేసుకుంది. అయితే చిన్నారుల కోసం కుటు-ంబ సభ్యులు వెతకగా ఆచూకీ లభించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చిన్నారుల కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో క్వారీ గుంతవైపు వెళ్లిన కొందరు వ్యక్తులు చిన్నారుల మృతదేహాలు నీటిలో తేలియాడడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు క్వారి గుంతలో శవాలుగా తేలడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు కుటుంబ సభ్యులు.

# విమాన ప్రమాదం.. మోడీ దిగ్భ్రాంతి

➢ మొదటి పేజీ తరువాయి

చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## కూతురు కోసం లండన్ బయలేదరిన రూపానీ

➢ మొదటి పేజీ తరువాయి

విజయ్ రూపాని సైతం మరణించారు. మరోవైపు 50 మృతదేహాలను విమాన శకలాల నుంచి వెలికి తీశారు. సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరే అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్టు అధికారులు ప్రకటించారు.ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యలంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణ మయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు- విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది.

## వైభవోపేతంగా ఋష్య ముఖ బాలాజి పర్వత గిరి ప్రదక్షణ..

- ఆలయ కమిటీ సభ్యులచే ఘనంగా బొక్కలగుట్ట ఐదవ విడత గిరి ప్రదక్షణ కార్యక్రమం..
- ఋష్య ముఖ బాలాజీ గిరి ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభోత్సవం..
- పర్యావరణాన్ని పరిరక్షించాలి అంటూ గుట్ట చుట్టూ మొక్కలు నాటిన ఆలయ కమిటీ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్,వికాస్ తరంగణి సభ్యులు..



మన ప్రగతి న్యూస్/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం ప్రాంతంలోని బొక్కల గుట్ట గ్రామ శివారు ఆనుకొని ఉన్నటువంటి ఋష్యముఖ పర్వతం ఐదవ గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు,వికాస్ తరంగణి కమిటీ సభ్యులు నిర్వ హించారు.అనంతరం హనుమాన్ దేవాలయం నుండి సతి సమేత వెంకటేశ్వర స్వామి దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ఋష్య ముఖ బాలాజీ ఆలయ ముఖద్వారారం మాజీ సర్పంచ్ కిషన్ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.గుట్ట చుట్టూ 500 మొక్కలు నాటే ప్రణాళికను చేపట్టారు. వారు మాట్లాడుతూ.. చెన్నూరు నియో జకవర్గం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రి పదవి రావడంతో వారు గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొనలేక పోయా రని,ఋష్య ముఖబాలాజీ మందిరం వెళ్లే దారి సిసి రోడ్డు, కరెంటు సౌకర్యం, వీధి దీపాలు, వెలిగించి ఇస్తామని మాట ఇచ్చా రని వివరించారు.ఊరి ప్రజలందరి సహకారంతోని, నలుదిక్కుల నుండి ఎంతో మంది గుడికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, గుడి నిర్మాణం జరగడానికి బలికొండ కిషన్ అహర్నిశలు శ్రమిస్తూ సొంత ధన సహాయాన్ని అందిస్తురావడం ఊరికి ఎంతో గర్వకారణం అని అన్నారు. తన వంతుగా గుడికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇవ్వడం జరి గింది. వికాస్ తరంగణి వారు మాట్లాడుతూ.. ఋష్యముఖ పర్వదాన్ని త్రిదండి చిన్న జీయర్ స్వామి గుర్తించి 2004లో వచ్చి వెంకటేశ్వర స్వామి పాదుకలు ప్రతిష్టించన నుండి మరల 2025 సంవత్సరం వచ్చి బొక్కలగుట్ట ప్రాంతంలో వేద పాఠశాల, బడుగు బలహీన వర్గాల కోసం ఒక పాఠ శాల నిర్మించాలని స్వామి వారు మాట ఇవ్వడం జరిగిందన్నారు. సనాతన ధర్మంలో మన ఋష్య ముఖ పర్వత ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని గుట్టను కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలందరికీ ఉన్నదని స్వామివారి ఆజ్ఞ మేరకు ఒక లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. రానున్న రోజుల్లో బొక్కల గుట్ట ఒక ఆధ్యా త్మిక కేంద్రంగా ఒక పర్యాటక వాతావరణన్ని తలపిస్తూ ఎందరో మన్నులు పొందే ఒక దైవ క్షేత్రంగా మారుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరి ఆలయ కమిటీ అధ్యక్షులు బలికొండ కిషన్, కమిటీ సభ్యులు,మంచిర్యాల జిల్లా వికాస్ తరంగణి కమిటీ సభ్యులు, అఖండ భారత్ గోమాల సేవ ట్రస్ట్ సభ్యులు,మూగజీవుల సేవా సంఘం మంచిర్యాల జిల్లా సభ్యు లు,ఎఫ్.ఆర్.ఓ సుభాష్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, పట్టణ గ్రామ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కొండపోచమ్మ సాగర్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి నర్సింలు

మనప్రగతి న్యూస్ / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :

మర్కూక్ మండలం కొండపోచమ్మ సాగర్ పరిసర ప్రాంతాలను గురువారం రోజు సందర్శించిన గజ్వేల్ ఏసిపి నర్సింలు.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నర్సింలు మాట్లాడుతూ ప్రాజెక్టుల,చెరువులలో కుంటలలో,వాగులలో సరదా కోసం ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలి.లేదంటే ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని తెలిపారు.ఈత నేర్పించాలని ఉద్దేశం ఉంటే తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకుని వెళ్లాలని సూచించారు.ఒంటరిగా,ఫ్రెండ్స్ తో పిల్లలను ఈతకు పంపవద్దని తెలిపారు.పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు.ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు,స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి.ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని ఏమైనా కొత్త విషయాలు నేర్పించాలి అని సూచించారు.తల్లిదండ్రులు వెంబడి తీసుకుని వెళ్లిన పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని సూచించారు.పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందన్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు.పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.ప్రత్యేకంగా పండుగ దినాలు,సెలవు రోజులలో ప్రాజెక్టు వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.ప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారు.ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రాజెక్టు లోపలికి వెళ్లవద్దని సూచించారు.ప్రతి శనివారం ఆదివారం కూడా ప్రాజెక్టు వద్ద పోలీస్ పెట్రోలింగ్ ను ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు.ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి,మర్కుక్ ఎస్ఐ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన నల్ల బెల్లం,50 కిలోల పట్టికను పట్టివేత..

మన ప్రగతి న్యూస్/కేసముద్రం :

కేసముద్రం మండల కేంద్రంలోని నల్ల బెల్లం,పట్టికను పోలీసులు పట్టుకున్న ఘటన చోటుచేసుకుంది.. కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు వివరాలు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి..తావుర్య తండ గ్రామ స్మశాన వాటిక సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 10 క్వింటాల్ నల్ల బెల్లం మరియు 50 కేజీల పట్టికను స్వాధీనం చేసుకొని అట్టి విషయములో మాలోత్ అశోక్ (ముత్యాలమ్మ తండా), వాంకుడోత్ గణేష్ (దుబ్బ తండ), అను వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

## వేసవి సెలవులు ముగింపు..

### పాఠశాలలు పునః ప్రారంభోత్సవాలు..




మన ప్రగతి న్యూస్/ నడికూడ:

వేసవి సెలవులు ముగియడంతో పాఠశాలల పునః ప్రారంభోత్సవాలు పలువురిని ఆకట్టుకు న్నాయి. గురు వారం నడికూడ మండల కేంద్రంతో పాటు.. పులిగిల్ల యుపిఎస్ పాఠశాలలో జయశంకర్ బడి బాట, సామూహిక అక్షరాభ్యాసాలు అట్టహాసంగా మొదల య్యాయి. అధికారులు పాఠశాలలను తిరిగి పునః ప్రారంభించారు. వేసవి సెలవుల అనంతరం మొదటి రోజున పాఠశాలలను ప్రత్యేకంగా అలంకరించా రు. మండల విద్యాశాఖ అధికారి కె. హనుమంతరావు ఆధ్వర్యంలో విద్యార్థు లపై పూలు చల్లుతూ అధికారులు, ఉపా ధ్యాయులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పరకాల ఆర్డిఓ డాక్టర్ కె. నారాయణ ముఖ్య అతిథిగా హాజరై... విద్యార్థులకు యూనిఫాంలు,పుస్తకాలను పంపిణీ చేశారు. మండల ప్రత్యేక అధి కారి నవీన్ కుమార్, ఎంపీడీవో జి.విమల, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ శంకర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ తాళ్లపెల్లి స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

➢ మొదటి పేజీ తరువాయి

పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది.

## విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు

➢మన ప్రగతి న్యూస్ అహ్మదాబాద్,

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు బతికాడు. అతను మృత్యుంజయుడిగా నిలిచాడు. విశ్వాస్ కుమార్ రమేష్ లండన్ వెళుతున్న ప్రయాణికుల్లో బతికి బయటపడ్డాడు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఒక్కసారిగా కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. భారీ ప్రాణనష్టం సంభవించింది. ఈ విమానంలో ప్రయాణిస్తున్న అందరూ ప్రాణాలు కోల్పోయారని వార్తలు వచ్చాయి. అయితే ఒక్క వ్యక్తి అంత పెద్ద దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. అంత పెద్ద ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఆ వ్యక్తి పేరు విశ్వాస్ కుమార్ రమేష్. భారత సంతతికి చెందిన ఇతడికి బ్రిటన్ పౌరసత్వం ఉంది. భారత్‌లో ఉంటున్న తన కుటుంబ సభ్యులను కలిసేందుకు అతడు ఇటీవల ఇక్కడి వచ్చాడు. తిరిగి లండన్ వెళ్లేందుకు ఎయిరిండియా విమానం ఎక్కాడు. అతడు తన సోదరుడితో కలిసి ప్రయాణిస్తున్నాడు. ఆ సోదరుడి ఆచూకీ మాత్రం ఇప్పటివరకు లభ్యం కాలేదు. విశ్వాస్ ఎయిరిండియా విమానంలో సీట్ నెంబర్ 11ఆలో కూర్చుని ప్రయాణిస్తున్నాడు.హాస్పిటల్‌లో చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన విశ్వాస్ ప్రమాదం తర్వాత తన పరిస్థితిని వివరించాడు. నాకు స్పృహ వచ్చే సరికి నా చుట్టూ మృతదేహాలున్నాయి. నాకు చాలా భయం వేసింది. నేను పైకి లేచి పరిగెత్తాను. ఎక్కడ చూసినా విమానం శిథిలాలే కనబడ్డాయి. నన్ను ఎవరో పైకి పట్టుకుని అంబులెన్స్ ఎక్కించి హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తేరుకున్న తరవాత వివరించాడు.

## కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

➢ మొదటి పేజీ తరువాయి

మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటు-న్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు-న్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్దానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

## ప్రయాణికుల ప్రాణాలకు భద్రత కరువు..

- రహదారిపై అడ్డంగా విరిగిపడ్డ చెట్ల కొమ్మలు..
- తొలగించని సంబంధిత శాఖ సిబ్బంది..





మన ప్రగతి న్యూస్/ నడికూడ:

అసలే వర్షాకాలం..ఆపై గాలి దుమారం.. చిరుజల్లుల వర్షానికి పుడమి పులక రించగా.. హఠాత్తు గా వీచే భారీగాలుల ప్రభావంతో అక్కడక్కడ చెట్ల కొమ్మలు విరిగి ప్రధాన రహదారులపై అడ్డంగా పడిపోతున్నా కానీ.. సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తు న్నారు. వివరాల్లోకి వెళితే.. నడికూడ మండలం కేంద్రంలోని పరకాల - నడికూడ ప్రధాన రహదారికి ఇరువైపులా హరిత హారంలో భాగంగా గతంలో జిపి సిబ్బంది మొక్కలు నాటారు. ఆ చెట్లు ఏపుగా పెరిగి..ఈ అకాల గాలి బీభత్సవానికి ఆ చెట్ల కొమ్మ లు విరిగి రోడ్డుపై పడి పోవడంతో ప్రయా ణికులకు ప్రాణ సంకటంగా మారింది. రోడ్డుపై అడ్డంగా పడి రోజులు గడిచినా పట్టించుకున్నా పాపాన పోలేదని ప్రయా ణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరకాల – హుజరాబాద్ ప్రధాన రహదారి కావడంతో నిత్యం పలు వాహనాలలో ప్రజలు భారీగానే ప్రయాణం చేస్తుంటా రు.. దీనితో ప్రయాణికులు ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. దీనితో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం లేకపోలేదు. భారీ స్థాయిలో ప్రమాదాలు జరగక ముందే సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు..లేదా స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు.. స్పందిం చి, ఆ చెట్ల కొమ్మలు తొలగించి ప్రయాణి కుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## పరకాల ఆర్యవైశ్య సంఘంచే ఘన సన్మానం..

మన ప్రగతి న్యూస్/ పరకాల:

పరకాల ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శివాజీ, కోశాధికారి ఎర్ర లక్ష్మణ్ లను పరకాల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆర్యవైశ్య సంఘ సోదరులు మర్యా ద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్యవైశ్య సంఘ నాయకులు సూర్యదేవర సదానందం, తమ్మిశెట్టి వెంకన్న, శ్రీరాం రవీందర్, ఇరుకుల్ల లక్ష్మణ్, ఎర్రం విద్యాసాగర్, దేవ సతీష్, శ్రీమన్నారాయణ, పాత రవీందర్, కొండ్ల విజయ్, ఎల్లంకి సతీష్, పుల్లూరు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నార

మన ప్రగతి
RNI-TEL/2014/56375
శుక్రవారం
13.06.2025

# అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కనితి సత్యనారాయణ




మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

ములకలపల్లి మండలంలోని అల్లి గుంపు గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనిక సత్యనారాయణ, ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఈయన రామ్మోహన్రావు సంయుక్తంగా పాల్గొనడం జరిగింది. అదేవిధంగా కిషోర బాలికలకు పల్లి చిక్కి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, కొత్త గంగారం గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాకేష్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఆశా వర్కర్ కమల తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్య లభిస్తుంది

- విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి
- విశ్రాంత ఉపాధ్యాయుడు నాగయ్య



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధిస్తారని విశ్రాంత ఉపాధ్యాయుడు దారా నాగయ్య అన్నారు. గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం లోని బమ్మెర గ్రామ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించి పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు దారా నాగయ్య విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే నగదు బహుమతులు అందజేసే కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలోప్రథమ బహుమతిగాను జోగు హరితకు 5000 బహుమతి మారేపల్లి వైష్ణవికి 3000రూ తృతీయ బహుమతికి గుర్రం నిఖిలకు 2000 రూపాయలను నాగయ్య విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రామ్మోహన్ రావు, వెంకటేశ్వర్లు,నరసింహస్వామి,యాకూబ్ పాషా, స్వామి,లావణ్య కుమారి,నూర్జహాన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి




మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గంప్రతినిధి:

ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాద్ లో గల సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలుసుకొని గురువారం హాస్పిటల్ కు వెళ్లి ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

మన ప్రగతి న్యూస్ /ఆత్మకూరు:



ఆత్మకూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం భూమి పూజ చేసి ముగ్గు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం విడుతలవారీగా నిధులు మంజూరవుతాయని, ప్రధానంగా పేద, బడుగు, బలహీన, దళిత మైనార్టీ వర్గ కుటుంబాలకు నీడ కోసం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఇందిరమ్మ కళలను దేశంలోనే ఏక్కడ లేని విధంగా తెలంగాణలోని 33జిల్లాలో మొదట విడతగా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసింది,ప్రతి పేదవాడి ఇంటి కల సాకారం కానుందని తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ఉండకూడదని కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎక్కడలేని విధంగా ఈ కార్యక్రమం అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జైపాల్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, కాంగ్రెస్ నాయకులు నాగేల్లి కిరణ్, బరుపట్ల రాజు, పాపని శ్రీను, సంగే మహేందర్, జన్నారపు కరుణాకర్, వద్దేపల్లి వేణు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బరుపట్ల అయోధ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే,మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే,మాగంటి గోపీనాథ్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర మాజీమంత్రి దయాకర్ రావు అన్నారు. గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో మృతి చెందిన మాగంటి గోపీనాథ్ ఇంటికి మాజీ మంత్రి ఎరిబల్ దయాకర్ రావు వెళ్లి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేత గా పేరు సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయనేతగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఆయన వెంట జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి ఒక రోజు జైలు శిక్ష

- నలుగురికి (04) జరిమనా
- ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

మన ప్రగతి న్యూస్ /సూర్యాపేట జిల్లా స్టాపర్




మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఐదు మంది (05) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ అన్నారు. పట్టుబడిన వాళ్లని కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష మరియు రూ.1,000/- జరిమానా, అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా నలుగురికి (04) కలిపి రూ.3,500/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మన ప్రగతి న్యూస్ నల్గొండ/మిర్యాలగూడ

ప్రభుత్వ విద్యాసంస్థల్లో 2025 విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రో జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు యూనిఫాం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్ లో మరియు దామరచర్ల మండల కేంద్రంలోనీ ప్రభుత్వ పాఠశాలలో పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ మరియు యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేస్తూ,విద్య కి పెద్దపీట వేస్తుంది అందులో భాగంగానే గతంలో లాగా నిర్లక్ష్యం చేయకుండా మొట్టమొదటిసారి ప్రభుత్వ పాఠశాలల ప్రారంభ దినం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్ అందజేసి మార్పునకు ముందడుగేశాము అని అన్నారు.. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అని అన్నారు.ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

# విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆకునూరి సతీష్ చారి



మన ప్రగతి న్యూస్/ భూపాలపల్లి బ్యూరో:

విశ్వబ్రాహ్మణ ,విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్యసంఘం జిల్లా అధ్యక్షులు ఆకునూరి సతీష్ చారి ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చి విశ్వ బ్రాహ్మణులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కుల వృత్తులు రోజు రోజుకు నిరాధరణకు గురి కావడంతో విశ్వకర్మలు దిక్కు తోచని స్థితిలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వృత్తుల లేక బ్రతుకులు భారమై కుటుంబాలను నెట్టుకొస్తున్న విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకొని యాభై సంవత్సరాలు నిండినవారికి రూ5 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. . నియోజకవర్గ కేంద్రంలో 20ఎకరాల స్థలం కేటాయించి, వృత్తి శిక్షణ, వృత్తి చేసుకోవడానికి చిన్నతరహా పరిశ్రమల రూపంలో పంచవృత్తులు ఒకే చోటనిర్వహించుకోవడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ కార్యాలయాలల్లో నిర్వహించే కార్పెంటరీ పనులను గుత్తే దారులకు కాకుండా విశ్వబ్రాహ్మణులకే అప్పగించాలని కోరారు. విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి వివరించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా విద్యార్థుల ర్యాలీ




మన ప్రగతి న్యూస్/ మహాదేవపూర్:

భారత ఆర్మీ పాకిస్తాన్ పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా మహాదేవపూర్ శిశు మందిర్ విద్యార్థులు గురువారం రోజు ర్యాలీ నిర్వహించారు. మే 7న ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగా, అప్పుడు వేసవి సెలవులు కావడంతో గురువారం పాఠశాల పునః ప్రారంభం కావడంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు భారత్ మాతాకీ జై!, వందేమాతరం, వీ సపోర్ట్ ఇండియన్ ఆర్మీ వీధుల్లో అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆపరేషన్ సిందూర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో సరస్వతి మాతకు ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహనాచారి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణ, దేశభక్తి అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలి.

- జిల్లా రవాణా శాఖ అధికారి.టి. వెంకటేశ్వరరావు కు వినతి పత్రం అందజేసిన
- పి వై ఎల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. బీరెల్లి దానయ్య, పి హరీష్ డిమాండ్ చేశారు



మనప్రగతి న్యూస్/ జోగులాంబ గద్వాలజిల్లా ప్రతినిధి:


జోగులాంబ గద్వాల జిల్లాలోని జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్ బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయొద్దని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం మే నెల లోగా స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ చేయించాల్సి ఉండగా స్కూల్స్ యాజమాన్యం గడువు దాటినప్పటికి పూర్తిస్థాయిలో బస్సులకు సామర్థ్య ఫిట్నెస్ పరీక్షలు చేయించని పరిస్థితి నేడు జిల్లాలో కనిపిస్తుందని అన్నారు. కావున ఫిట్నెస్ లేని బస్సు లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జరిచేయవద్దని కోరుతూ ప్రగతిశీల విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.స్కూల్ బస్ లలో ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మిడిల్ రాడ్స్, విండోస్ దగ్గర సైడులకు జాలి లేకుండానే పాత బస్ లకు కొత్త రంగులు అద్ది ఫిట్నెస్ తేవడం కోసం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి, తల్లితండ్రులను, అధికారులను మభ్యపెడుతున్నారాని వారి పై వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఫిట్ నెస్ లేని బస్సుల్లో సీట్ల పరిమితి మించి రోజూ వందల మంది విద్యార్థులను తరలిస్తు విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడుతున్నారు అని .పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి దానయ్య పి హరీష్ అన్నారు, చాలీచాలని జీతాలు ఇస్తూ లైసెన్సులు లేని డ్రైవర్లను నియమించి విద్యార్థులను ఎక్కించడానికి దింపడానికి క్లీనర్లను నియమించకుండా ప్రైవేట్ స్కూల్ ల బస్సులతో ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు పోయినవి .ప్రైవేట్ స్కూల్ బస్సుల యాజమాన్యం పై వారి ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో కొన్ని బడా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల నడుపుతూ విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి కిలోమీటర్ల పేరుతో 30వేల నుండి 50వేల రూపాయల వరకు ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నా కూడా జిల్లా విద్యా శాఖ మరియు రవాణా శాఖ అధికారులు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్స్ బస్సులను సీజ్ చేసి స్కూల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

RNI-TEL/2014/56375
మన ప్రగతి
తెలుగు జాతీయ దిన పత్రిక



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు వర్ధంతి...

- ముఖ్యఅదితి గా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్...



మన ప్రగతి న్యూస్ / సత్తుపల్లి ఆర్సీ.

సత్తుపల్లి పట్టణం జలగం పార్క్ లోమాజీ ముఖ్య మంత్రి, అభివృద్ధి ప్రదాత, సర్దార్ జలగం వెంగళ్రావు వర్ధంతి సందర్బంగా ఆ మహానుభావుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, పింగళి సామియేలు,సత్తుపల్లి పట్టణం మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జలగం అభిమానులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- డిజిటల్ క్లాస్ రూమ్ ఓపెన్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్





మనప్రగతి న్యూస్/చిట్యాల

చిట్యాల మండలంలోని నైన్ పాక మండల ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల పున ప్రారంభం రోజున డిజిటల్ క్లాస్ రూమ్స్ ని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల రాజేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఈఓ రాజేందర్ మారుతున్న విద్యావ్యవస్థకు అనుకూలంగా ప్రవేటు దీటుగా నైన్ పాక పాఠశాలలో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయడం ఆనందం కలిగిస్తుందని గ్రామ ప్రజలు పిల్లలను ప్రభుత్వ బడికి పంపి నాణ్యమైన విద్యను పొందాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పాముకుంట్ల తిరుపతి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. తదనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొడె పాక రఘుపతి , సీఎంఓ సామల రమేష్ , కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ఊర్మిళ , ప్లానింగ్ కోర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ ఉపాధ్యాయులు సదానందం, శ్యామ్, అనిల్, ఇక్రమ్, హసీనా, రాజేష్, సీపీ తిరుపతి పాల్గొన్నారు

## బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను కలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మ న ప్ర గ తి న్యూ స్ / పా ల కు ర్తి నియోజకవర్గం ప్రతినిధి :



అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాదుకు చేరుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కెసిఆర్ ను కలిసి రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామల గురించి చర్చించినట్లు తెలిపారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

ములకలపల్లి మండలంలోని జిపిఎస్ రేగులకుంట పాఠశాల నందు విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలు, ఒక జత బట్టలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా వచ్చినవి. వాటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ, ఉపాధ్యాయుల సమక్షంలో గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రారంభోత్సవం నాడే అన్ని పాఠ్యపుస్తకాలు, ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వానికి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగులకుంట హెచ్ ఎం శంకర్, ఉపాధ్యాయులు సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## "మిత్రమానేనున్నా..అధైర్యపడొద్దు.!





మనప్రగతి న్యూస్/జగదేవపూర్ ప్రతినిధి

సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మిత్రమా నేనున్నా నీకు అంటూ నువ్వు అధైర్యపడొద్దని అండగా ఉంటా అని తన తోటి మిత్రుడు చెక్కల మహేష్ రమేష్ కు భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రమేష్ 4 రోజుల క్రితం రోడ్ ప్రమాదంలో గాయాలై ఆస్పత్రిలో చేరారు, హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా రమేష్ ఆర్థిక పరిస్థితుల వల్ల, డబ్బులు లేక ఇబ్బంది స్థితిలో ఉన్న రమేష్ ను తన తోటి మిత్రుడు చెక్కల మహేష్. గురువారం హాస్పటల్ కి వెళ్లి తన మిత్రుని పరామర్శించి వారి అనారోగ్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తన ఫ్రెండ్ కి ధైర్యంగా ఉండాలని చెప్పారు. అనంతరం ఆస్పటల్ నిమిత్తం ఖర్చులకు ? 10,000/- రూ. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చెక్కల మహేష్ మాట్లాడుతూ నాతోటి మిత్రుడు రమేష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నడు నా మిత్రునికి అండగా ఉంటానని పేర్కొన్నారు. నేను సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని వారు అన్నారు.

## మంత్రి గడ్డం వివేక్ కి శాలువాతో సన్మానం..

- కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి

మన ప్రగతి న్యూస్ / ముస్తాబాద్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కార్మిక, ఎంప్లాయ్మెంట్, మైనింగ్ మంత్రిగా గడ్డం వివేక్ మంత్రి పదవి స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, వారిని ఆత్మీయంగా మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలుపుతూ మంత్రికి శాలువాతో సన్మానించి పూల బొకే ను అందజేశారు...

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

- ఏ,వో అరుణ్ బాబు

మన ప్రగతి న్యూస్/ములకలపల్లి



తెలంగాణ వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేట ఆధ్వర్యంలో రేపు అనగా జూన్ 13 వ తారీకు శుక్రవారం నాడు మన జగన్నాధపురం గ్రామం రైతు వేదికలో " రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" మరియు" రైతు రిజిస్ట్రేషన్" కార్యక్రమం ఉదయం 9.00 గంటల నుండి జరుగును. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొని పంటల సాగులో పాటించాల్సిన మేలైన శాస్త్రీయ యాజమాన్య పద్ధతుల గురించి వివరిస్తారు. కావున మన జగన్నాధపురం మరియు పరిసర గ్రామ రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం.

## విద్య సంస్థల చైర్మన్ జైపాల్ రెడ్డికి ఘనంగా సన్మానించిన పలువురు నాయకులు




మన ప్రగతి న్యూస్/ ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ఆర్కే గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల చైర్మన్ జైపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్కే డిగ్రీ కాలేజ్ ఆవరణలో సాయంత్రం జరిగిన జన్మదిన వేడుకల్లో సదాశివ నగర్ మండలం మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గాంధారి మండలం టిఆర్ఎస్ అధ్యక్షుడు శివాజీ రావు వీఆర్వోల సంఘం సెక్రటరీ జనరల్ సుధాకర్ రావు ఫారెస్ట్ రేంజ్ అధికారి విద్యాసాగర్ తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ నాగరాజు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు బాల్ కిషన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పాల్గొన్న నాయకులు ఆశీర్వదించారు.

## భాదిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్



మన ప్రగతి న్యూస్/ ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన తాత సిద్ది రాములు 50 మనవడు శ్రేయాంక్ 04 వెళ్తున్న వాహనాన్ని బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింగి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ బస్వన్నపల్లి గ్రామంలో గల సిద్ది రాములు మరియు శ్రేయాంక్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి, ఆర్థిక సహాయం అందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాల బాధాకరం అని అన్నారు. చనిపోయిన వారి కుటుంబసభ్యులకు ప్రభుత్వం తరపున నుండి పరిహారం అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన నాయకులు

- మాజీ జెడ్పిటిసి పి రాజేశ్వరరావు

మన ప్రగతి న్యూస్/ ఎల్లారెడ్డి



రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి మాజీ ఎంపీటీసీ ఉమాదేవి భర్త ఆర్టీసీ, కండక్టర్ భూపల్లి దత్తాద్రి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలుసుకొని ఆస్పత్రికి వెళ్లి ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి పరమర్శించారు. గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదం గురై మోకాలుకు ఫ్యాక్చర్ కావడంతో కామారెడ్డి పట్టణంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించి, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. వీరి వెంట జిల్లా గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్, మోషంపూర్ గ్రామ టిఆర్ఎస్ నాయకుడు మంగళరపు మురళి, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుంది..

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గుపోసిన టిపిసిసి సభ్యులు గుగులోత్ దస్రు నాయక్



మన ప్రగతి న్యూస్/కేసముద్రం :

కాట్రపల్లి గ్రామంలోని టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హక్కు పత్రాలు అందజేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది..ఈ సందర్భంగా కాట్రపల్లి,గ్రామంలోని ఎస్సీ కాలనీలో దైత అనిత - సాంబయ్య,మరియు గడ్డం కరుణ- గణేష్ కు ఇందిరమ్మ ఇండ్ల హక్కు పత్రాలు అందజేసి వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఎంతోమంది పేద ప్రజలు సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉండగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో ఉన్న పేదరికం నిర్మూలించాలని ఉద్దేశంతో ప్రతి పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చాలని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేస్తూ ప్రతి పేదవాళ్ళ విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుకొని గృహ నిర్మాణ కార్యక్రమాలతో ముందుకు వెళుతూ ప్రతి పేద వాడిని ఆదుకోవాలని ఆలోచనతో ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పి ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదవారికి రానున్న రోజులలో విడుదలవారీగా స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు నరేందర్ రెడ్డి,సహకారాలతో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ప్రతి పేదవాళ్లను ఆదుకుంటామని చెప్పి వారి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జల్లే యాకాంబరం,పుట్ట ప్రభాకర్, అడపా రవీందర్,ఎస్సీ కాలనీ పెద్దమనిషి జల్లే మహేష్,ఎడెల్లి దేవరాజు, పూజల సుధాకర్, ఎడెల్లి డేవిడ్,రాజు, జల్లే కరుణాకర్,సందేపాక జంపాయ,దళిత సారయ్య, పానుగంటి రాములు,పోలేపాక రమేష్,తదితరులు మహిళలు పాల్గొన్నారు..

జిల్లా ప్రగతి
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
...తెలుగు జాతీయ దిన పత్రిక
RNI-TEL/2014/56375
శుక్రవారం
13.06.2025

# పార్క్ చేసిన బైకు చోరీ..!

మనప్రగతి న్యూస్/జగదేవపూర్ ప్రతినిధి





సిద్దిపేట జిల్లా జగదేవపూర్ జగదేవపూర్ మండల కేంద్రంలోని చట్లపల్లి గ్రామానికి చెందిన అన్నబోయిన లక్ష్మణ్ కుకునూరు పల్లి లోని బస్ స్టాప్ వద్ద పార్క్ చేసి ఉంచిన ఓ బైక్ చోరీకి గురైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి,మంగళవారం ఉదయం తన ప్యాషన్ ప్రో బైక్ ను కుకునూరు పల్లి బస్ స్టాప్ వద్ద 12: 30 నిం..లకు పార్క్ చేసి సిద్దిపేట వెళ్లి 9:00 గంటలకు వచ్చే చూసే సరికి గుర్తు తెలియని వ్యక్తులు బైక్ ను చోరీ చేశారు,గుర్తించిన బాధితుడు వెంటనే పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ అడ్మిషన్లు ప్రారంభం

మన ప్రగతి న్యూస్ /ఆత్మకూరు:



ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎం తో కాలంగా ఎదురుచూస్తున్న సైన్స్ గ్రూప్లో ఎంపీసీ,బైపీసీ తెలుగు మీడియం ,ఇంగ్లీష్ మీడియం కళాశాల నందు అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే సిఇసి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం గ్రూపులో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సత్తుపల్లి పట్టణం లో ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం...

- మొదటి రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం...
- ముఖ్యఅదితి గా ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్...



మన ప్రగతి న్యూస్ / సత్తుపల్లి ఆర్సీ.

సత్తుపల్లి పట్టణంపాత సెంటర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల లో, ప్రాథమిక పాఠశాల లో 2025-26 విద్యా సంవత్సరం పాఠశాల పునః ప్రారంభం కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.దేశ చరిత్ర లోనే ఎన్నడూ, ఎప్పుడు లేని విధంగా పాఠశాల ప్రారంభం రోజే ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల కు స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు ఒకేసారి అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు , పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్యులు అని తెలిపిన ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర%శ% లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల కు, ప్రభుత్వ కాలేజీ లకు, విద్యా కు, మధ్యాహ్న భోజనం కు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం జిల్లా లోనే సత్తుపల్లి నియోజకవర్గం లో 10 వ తరగతి లో ఉత్తమ ప్రతిభ అందించి ఘనత మన నియోజకవర్గం కు తీసుకువచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్స్ కు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎం ఇ ఓ , ఎంపీడీఓ,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాలల చిన్నారులు వారి తల్లిదండ్రులు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,పింగళి సామియేలు,సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో భారీ వర్షం లో తట్టు ప్రాంతాలు జలమయం



మన ప్రగతి న్యూస్ /ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఒకసారిగా కురిసిన వర్షంతో ప్రధాన రహదారులతోపాటు పలు కాలనీలలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కురిసిన భారీ వర్షంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా పట్టణంలోని రెండవ వార్డు పరిధిలో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా పలు ఇళ్లల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తమ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను వేడుకున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి.

- క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి.
- బాలలకు తరగతిగదితోనే ఉజ్వల భవిష్యత్తు.
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించబడినది.
- 14 సం. రాల లోపు పిల్లలు బడిలోనే విద్యను అభ్యసించాలి.
- ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ఉన్నత విద్యను అందిస్తున్నారు.
- కె. నరసింహ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట




మన ప్రగతి న్యూస్ సూర్యాపేట జిల్లా స్టాపర్

ఈ విద్యా సంవత్సరం పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న సందర్భంగా ఈరోజు సూర్యాపేట పట్టణంలో గల ప్రభుత్వ నెంబర్.2 ఉన్నత పాఠశాల ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ సందర్శించి విద్యార్థులకు స్వాగతం తెలుపుతూ వారితో మమేకమై మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, మిఠాయిలు, పూలు అందించి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజాన్ని మంచి మార్గంలో నడిపే వృత్తి ఉపాధ్యాయ వృత్తి, తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు, దేవుడు ప్రసాదించిన వరం ఉపాధ్యాయులు అన్నారు. బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది అన్నారు, ప్రతి ఒక్కరూ పాఠశాలకు వెళ్ళాలి, బాలల చదువులకు ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించబడినడి, 14 సం. రాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు అని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పోలీస్ టీమ్స్ పని చేస్తున్నాయి అన్నారు. బాలల చదువులను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి, బాలలను బడికి పంపాలి అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధ రోజున పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహిస్తూ పౌరులు సన్మార్గంలో నడవాలని మంచిని బోధిస్తూ పోలీసుగా మేము కూడా ఉపాధ్యాయునీ వలె పని చేస్తున్నాము అన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సత్ప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అన్నారు. చాలా సంత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారినది ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు. నేను కూడా మారుమూల పల్లెటూరులో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేశాను, ఐపీఎస్ అధికారిగా మీ ముందుకు వచ్చాను అని ఎస్పి తెలిపినారు, జిల్లా లో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, విద్యావంతులు, అధికారులు చాలావరకు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చినవారే అన్నారు. విజయం సాధించిన వాళ్ల జీవితాలను విద్యార్థులు స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ పాఠశాలలో చదివి ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుని ప్రతమ స్థానం విద్యార్థికి రూ. 10,116/-, ద్వితీయ స్థానం విద్యార్థికి రూ. 5116/- జిల్లా పోలీసు శాఖ తరపున బహుమతిగా ఇస్తాను అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ యం.ఉదయ సీఐ రాజశేఖర్, ఎస్సై ఏడుకొండలు, సాయిరాం, పాటశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

# పాఠశాల పున ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు బంతిపూలతో ఘన స్వాగతం పలికిన పాఠశాల బృందం..

- పాఠశాలలో యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాల పంపిణీ



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

సబ్ స్టేషన్ తండా ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. నూతనంగా ఎంపీపీ ఎస్,ఎస్టి కాలనీ పాఠశాలకు వస్తున్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు,బంతిపూలతో పిల్లలు మరియు ఉపాధ్యాయులు కలిసి ఘన స్వాగతం చెప్పడం జరిగింది.. ముఖ్య అతిథిగా మాజీ ఉప సర్పంచ్ సురేందర్ నాయక్ మరియు ఎల్ హెచ్ పి ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ పాల్గొనడం జరిగింది.. నూతనంగా వచ్చిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు యూనిఫామ్ ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్ ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమంగా రూపుదిద్దుకుంటుంది అని చెప్పడం జరిగింది..నరేష్ నాయక్ మాట్లాడుతూ పిల్లలు ఉత్తమ పౌరులుగా తీర్చేదిద్దా బడాలంటే సరైన మార్గం ప్రభుత్వం పాఠశాలలే అని చెప్పడం జరిగింది.పాఠశాల అధ్యాపకులు ప్రధానోపాధ్యాయులుబి.బద్రు,జె.స్వప్న, మాట్లాడుతూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాల చేర్పించినట్లయితే వారికి నాణ్యమైన ఉచిత విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫామ్ మధ్యాహ్నం భోజనం అందిస్తామని చెప్పడం జరిగింది..

# సత్తుపల్లి పట్టణం లో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమము...

- ముఖ్యఅదితి గా ఎమ్మెల్యే డా. మట్టా. రాగమయి దయానంద్...

మన ప్రగతి న్యూస్ / సత్తుపల్లి ఆర్సీ.



సత్తుపల్లి నియోజకవర్గం - సత్తుపల్లి పట్టణం లో పలు ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజా, శంకుస్థాపనలు చేసిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.సత్తుపల్లి పట్టణం లో 18,19,23 వ వార్డు ల్లో ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన, భూమి పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ పేద వాడి ఇంటి కళ నెరవేర్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టివిక్రమార్కకి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరావు కి ప్రజలు అందరు తరుపున ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గం లో మొత్తం 3,500 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపడుతున్నాము అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు అని, సంక్షేమ పథకాలు అని పేద ప్రజలకు అందుతాయి అని ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ప్రభుత్వ అధికారులు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, పింగళి సామియేలు,సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వపాఠశాలలోనే చేర్పించాలి


- ప్రధానోపాధ్యాయులు పి.శేషు




మన ప్రగతి న్యూస్/నాగార్జున సాగర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ,బడిబాట, కార్యక్రమాన్ని నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ లో ఉన్న వేమూరి అభిరామ్ మోడల్ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు పిశేషు ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలియచేస్తు అనంతరం విద్యార్థులందరికి ఏక రూప దుస్తులు,ఉచిత పాఠ్య పుస్తకాలు పంపీణి చేయటం జరిగింది. తల్లితండ్రులు పిల్లలను విరివిగా ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విధంగా ప్రోత్సాహించాలని ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సాహించవద్దని పాఠశాలలో విశాలమైన తరగతి గదులు,ఆడుకోవటానికి క్రీడా ప్రాంగణాలు, కంప్యూటర్ విద్య తో పాటు నైపుణ్యం సాధించే దిశగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాద్యాయులు,వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వపాఠశాలలోనే చదువుకొని ఉన్నతమైన ఆశయ సాధనకు కృషి చేయాలని మంచి ఆలోచనలతో ముందుకు పోయే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో శేషు తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనం ను ప్రారంభించిన... ఎమ్మెల్యే డా మట్టా రాగమయి దయానంద్.



మన ప్రగతి న్యూస్ / సత్తుపల్లి ఆర్సీ.

వేంసూరు మండలం- చిన్న మల్లెల గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో సుమారు 20 లక్షలు రూపాయలు నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కీ సహకారం అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరావు,పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రులకు సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేసిన. ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలు తెలియజేసిన.సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందుతున్నాయి. ఎమ్మెల్యే డా మట్టా రాగమయి దయానంద్.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పి ఆర్ డి ఇ , పి ఆర్ ఎ ఇ , ప్రభుత్వ అధికారులు, వేంసూరు మండలం, చిన్న మల్లెల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా ప్రగతి
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక
RNI-TEL/2014/56375



## బడి ఈడు పిల్లలు అంతా సర్కారు బడిలో చేరాలి

- ఆలేరు పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఎంఈఓ



మన ప్రగతి న్యూస్/ నెల్లికుదురు:

బడి ఈడు పిల్లలు అన్ని వసతులు ఉన్న సర్కారు బడిలోనే చేరాలని ఎంఈఓ రాందాస్ అన్నారు. గురువారం మండలంలోని ఆలేరు పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బడిబాట చేపట్టి స్కూల్లో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు మోటివేషన్ చేయాలని ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను వాళ్లకు తెలియచేస్తూ స్కూల్లో చేర్పించే విధంగాచర్యలుతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల రీ ఓపెనింగ్ రోజే విద్యార్థులకు బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ

మనప్రగతి న్యూస్ /గంగారం:



మ(ద్రి గూడెం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేసవి సెలవుల అనంతరం నేడు జూన్ 12 న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పున:ప్రారంభం అయిన సందర్భంగా మద్రిగూడెం పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలను సర్వాంగ సుందరంగా మామిడి ఆకుల తోరణాలు.రంగు రంగుల బెలూన్లు తో అలంకరణ చేశారు.పాఠశాల రీ ఓపెనింగ్ రోజే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు. యూనిఫామ్స్.స్వీట్స్.పంపిణీ చేసి విద్యార్థులు వారి తల్లి దండ్రులకు నూతన ఉత్సాహాన్ని అందించారు.గ్రామస్తులు.పిల్లలు తమ పాఠశాల పండగ వాతారణం లో ప్రారంభం కావడంతో చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధనోపాధ్యాయులు బానోత్ శ్రీనివాస్.స్కూల్ చైర్మన్ సువర్ణ పాక నర్సయ్య.ఉపాధ్యాయురాలు సోలెం సింధు.పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే...


- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాక తో ఏర్పడిన పండుగ వాతావరణం.



మన ప్రగతి న్యూస్ / సత్తుపల్లి ఆర్సీ.

వేంసూరు మండలం- చిన్న మల్లెల గ్రామం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా పేద ప్రజలకు అందించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో బాగం గా చిన్న మల్లెల గ్రామానికి చెందిన తన్నీరు నాగేశ్వరావు , తన్నీరు దుర్గయ్య ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావటం తో ఈరోజు వారి గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర%శీ% లో ఇందిరమ్మ ఇల్లు అందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు,పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రులకు సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేసిన ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్.ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన లు మరియు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లు చేస్తూ ఉంటే ప్రజలు కుటుంబాల్లో చెప్పలేని ఆనందం చూస్తూ వున్నాము అని తెలిపిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలతో మరియు శంకుస్థాపన లతో పట్టణాల్లో, గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పి ఆర్ డి ఇ , పి ఆర్ ఎ ఇ , ప్రభుత్వ అధికారులు, వేంసూరు మండలం, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోమిరెడ్డి,చిన్న మల్లెల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ,లబ్ధిదారులు,ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం




మన ప్రగతి న్యూస్/ పిట్లం:

పిట్లం మండల కేంద్రంలోని ఏడవ అంగన్వాడీ కేంద్రంలో గురువారం అంగన్వాడీ టీచర్ ప్రవీణ అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ హాజరై అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన ఏక్ బిర్యానీ పథకాన్ని పర్యవేక్షించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఆకర్షించేలా సెల్ఫీ పాయింట్, బెల్, చిన్నారులను ఆకర్షించేలా బుగ్గల తో అంగన్వాడి కేంద్రాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా స్వరూప, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నముప్పారంలో పెద్దమ్మ తల్లికి పూజలు

- ముదిరాజ్ కుల పెద్ద పిట్టల నరేష్ ప్రత్యేక పూజలు



మన ప్రగతి న్యూస్/ ఇనుగుర్తి:

ఇనుగుర్తి మండలం లోని చిన్న ముప్పారం లో ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లికి ముదిరాజు లు గురువారం. అమ్మవారిని అలంకరించి పూలదండలతో అలంకరించి బోనం సమర్పించి మొక్కలను చెల్లించుకుంటూ ఘనంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లం పెద్ద ఐలయ్య, ముదిరాజ్ పెద్ద పిట్టల నరేష్ మాట్లాడుతూ ఏటా మృగశిర కార్తెలో చెరువు వద్ద ఉన్న ఆలయంలో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి పూజలు చేసే ఆనవాయితీ పూర్వం నుంచి వస్తోందన్నారు. అమ్మ వారి ఆశీర్వాదంతో ముదిరాజ్ కు సంబంధించిన సకల కార్యక్రమాలను విజయం పొందే దిశగా పెద్దమ్మ తల్లి ఆశీర్వదిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ముదిరాజ్ జిల్లా ఇన్చార్జ్ గుండా వెంకన్న,గుండా చిన్న వెంకన్న, ముత్యాల ఐలయ్య, మల్లం వెంకన్న, అల్వాల వెంకన్న, గుర్రం యాకయ్య,మల్లం రాములు, పిట్టల లక్ష్మయ్య, బెల్లం ఉప్పలయ్య,బిక్షం, ఉప్పలయ్య పిట్టల నరేష్,కుమారస్వామి మల్లం వెంకన్న ముదిరాజులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలపరిష్కారం

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు.



మనప్రగతి న్యూస్ / జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:

జోగులాంబ గద్వాల జిల్లాలోని గురువారం ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భూములపై రైతులకు పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు.అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం వరకు కొనసాగుతుందని తెలిపారు. రైతులు తమ భూ సమస్యల వివరాలతో సంబంధిత ఫారాలను నింపి సమర్పించాలని సూచించారు.అధికారులు ప్రతిరోజూ దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్డేట్ చేయాలనీ ఆదేశించారు. ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి దశలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలనీ, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని,భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన డిసిసిబి అధ్యక్షులు



మన ప్రగతి న్యూస్/ పిట్లం:

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావును తన నివాసంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పరమర్శించారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడి నియోజకవర్గ ప్రజలకు సేవలు చేయాలని కొనియాడారు. ఆయన వెంట జుక్కల్ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు బొడ్ల రాజు, తదితరులు ఉన్నారు.

## సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గా మహమ్మద్ యూసుఫ్

- సహాయ కార్యదర్శిగా నారాటి రమేష్..





మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

ములకలపల్లి మండల కేంద్రంలో నిన్న రాయల్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ పార్టీ 17వ మహాసభలు మండల కార్యదర్శిగా మహమ్మద్ యూసుఫ్ సహాయ కార్యదర్శిగా నారాటి రమేష్ తిరిగి రెండవసారి ఎన్నికైనారు. ఈ మహాసభలో మండల కౌన్సిల్ సభ్యులుగా 63 మంది కార్యవర్గ సభ్యులుగా 29 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సహాయ కార్యదర్శిగా ఎన్నికైన మహమ్మద్ యూసుఫ్ నారాటి రమేష్ జిల్లా నాయకత్వం తమపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ సిపిఐ పార్టీని మండలంలో అభివృద్ధిపరిచే పదంలో ముందుంటామని మండలంలోని ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.. తమను ఎన్నిక చేసిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు

## భరోసా షి టీం సఖి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్




మనప్రగతి న్యూస్ /జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:

జోగులాంబ గద్వాల జిల్లాలోని రెవెన్యూ కాలనీలో ఉన్న భరోసా, షి టీం మరియు సఖి కేంద్రాలను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి కేంద్రాల నిర్వహణ , సిబ్బంది విధులను పరిశీలించారు. అందులో బాగంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కాన్ఫరెన్స్ హాల్, డైనింగ్ హాల్, మెడికల్ రూమ్, సపోర్ట్ పర్సన్, స్టేట్మెంట్ రికార్డు, కౌన్సిలింగ్ రూమ్ లను పరిశీలించి భరోసా సిబ్బంది యొక్క పనితీరు మరియు రోజు వారి కేసుల గురించి తెలుసుకోవడం జరిగింది. లైంగిక వేధింపులకు గురై భరోసా కేంద్రానికి వచ్చే బాధితుల కు ఒకే గొడుగు కింద అన్ని సేవలు నిర్ణిత సమయంలో అందించాలని, వారికి తగిన సహాయం కూడా సకాలంలో అందేలా చూడాలని తెలియజేస్తూ సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.షి టీం కేంద్రాన్ని సందర్శించి రిసెప్షన్, కౌన్సిలింగ్ మరియు రైటర్ రూమ్ లను, రికార్డ్స్ ను పరిశీలించారు. నేటి నుండి విద్యా సంస్థలు ప్రారంభము అవుతునందున రోజు ఒక చోట అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గుర్తించిన హాట్ స్పాట్స్ లలో పకడ్బందీ గా నిఘా ఉంచాలని ఆదేశించారు. భరోసా, షి టీం కేంద్రాల నిర్వహణ పై ఎస్పీ సిబ్బందిని అభినందించారు. అనంతరం సఖి కేంద్రాన్ని సందర్శించి సెంటర్ ఫంక్షనింగ్ ను, సిబ్బంది విధులను పరిశీలించారు. అక్కడ బాధిత మహిళలకు అందిస్తున వసతి, భోజనం ఏర్పాట్లు, అందుతున్న కౌన్సిలింగ్, వస్తున్న కేసులు మొదలగు అంశాల గురించి ఇంచార్జి అధికారిశోభాఎస్పీ కి వివరించారు. ఎస్పీ వెంటగద్వాలసీఐ టంగుటూరి శ్రీను, గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ ,భరోసా షి టీం డబ్ల్యూ ఎస్ ఐస్వాతి కోఆర్డినేటర్ శివాని,సఖి కేంద్రం ఇంచార్జి శోభా భరోసా సఖి షి టీం సిబ్బంది పాల్గొన్నారు.

## భూదాన్ పోచంపల్లి ని సందర్శించిన రాష్ట్ర గవర్నర్ -జిష్ణుదేవ్ వర్మ




మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి:

భూదానోద్యమానికి నాంది పలికి, పట్టు చీరల తయా రీలో ప్రసిద్ధిగాంచి, ప్రపంచ ఉత్తమ గ్రామంగా ఎంపి కై, ఉత్తమ అవార్డు పొందిన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి కి రా ష్ట్ర గవర్నర్ గురువారం నాడు సందర్శించడం జరి గింది.ఇక్కడికి వచ్చిన గవర్నర్ నేరుగా పలువురు చేనేత కార్మికుల గృహాలకు వెళ్లి, కార్మికులు మొగ్గంపై చీరే నేస్తున్న తీ రును తిలకిం చారు. చేనేత కార్మికుడైన భాస్కర్ కుటుంబ సభ్యుల తో కలిసి గవర్నర్ దంప తులు ఫోటో దిగారు. అనంతరం స్థానిక గ్రామీణ పర్యాటక కేంద్రాన్ని సంద ర్శించారు. ఇక్కడ చీర త యారీకి ఉపయోగపడు నూలును పరిశీలించారు. చేనేత కార్మికులు చిటికీలు కట్టడం , రంగులు అద్దడం, రాట్నం తిప్పడం, ఆసు పో యడం, చీరె నేయడా న్ని చూశారు. రాష్ట్ర టెక్స్టైల్ శాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ శైలజ్జా రామ య్యర్ పట్టు చీర తయా రీ విధానాన్ని గవర్నర్ కు వివరించారు. చేనేత వస్త్రాల (పట్టు చీరె ల)ను, మొగ్గంపై నేసిన జా తీయ పథకాన్ని, జి -2 వ స్త్రాన్ని తిలకించి కాలా నై పుణ్యాన్ని ప్రశంసించారు.ఇక్కడ చేనేతలతో ముఖా ముఖి కార్యక్రమంలో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేతలు చేనే త ఎదుర్కొంటున్న సమ స్యలకు ప్రభుత్వం ద్వారా పరిష్కారం అయ్యేలా చూ డాలని కోరుతూ గవర్నర్ కు వినతి పత్రాలు అందజే యడం జరిగింది.తొలుత గవర్నర్ ను ఘ నంగా స్వాగతించగా, పో లీసుల గౌరవ వందనం చే శారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే అని ల్ కు మార్ రెడ్డి, జిల్లా కలె క్టర్ హనుమంతరావు, అ ధికారులు చేనేతలు, తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ లో పారిశుద్ధ్యానికి పెద్ద పీట

- 22 మంది పారిశుద్ధ్య కార్మికులతో యూనిట్ ఏర్పాటు
- కార్మికులతో పనులను ప్రారంభించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

మన ప్రగతి న్యూస్/కాప్రా ప్రతినిధి



ఉప్పల్ భగాయత్ హెచ్ ఎం డీ ఏ లేఅవుట్ లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో 22 మంది పారిశుద్ధ్య కార్మికులతో యూనిట్ ను ఏర్పాటు చేసినట్టుగా చెప్పారు. ఉప్పల్ భగాయత్ లో హెచ్ఎండీఏ లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలు జరిగి ఐదు ఏళ్లు అవుతోంది. అయినప్పటికీ వీధుల్లో పారిశుద్ధ్య పనులు జరుగడం లేదు. చెత్త చెదారంతో నిండి పోయి ఉన్నాయి. ఇదే విషయాన్ని కాలనీవాసులు కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో రజితపరమేశ్వర్ రెడ్డి జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులపై పలు విధాలుగా ఒత్తిడి తెచ్చి ఎట్టకేలకు భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో 22 మంది పారిశుద్ధ్య కార్మికులతో యూనిట్ ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో పారిశుద్ధ్య కార్మికులతో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఈ చందన, కాలనీ వాసులు సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, తోట అంజి రెడ్డి, మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సూర్య గోపాల్, వంశీధర్ రెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, బజారు నవీన్ గౌడ్, రంగుల శేఖర్, వంశీ,శివ పాల్గొన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
శుక్రవారం
13.06.2025

## పుణ్యక్షేత్రలకు మణుగూరు ఆర్టిసి బస్సులు....

- ప్రతి 30 మందికి ఆర్టీసీ బస్సు , అదే సౌకర్యం...డీ ఎం.




మనప్రగతి న్యూస్/పినపాక నియోజకవర్గం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మణుగూరు డిపో వారిచే పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను ఈనెల 27నుండి డీలెక్స్ బస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందని డీ ఎం స్వామి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే 27న డీలక్స్ బస్సు

మణుగూరు నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున రెండు గంటలకు వస్తుందని అన్నారు. ఈ పుణ్యక్షేత్రాల్లో మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయము, నుండి బొగత జలపాతం, అక్కడి నుండి మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి దర్శనం చేసుకుని, రామప్ప ఆలయం, అక్కడి నుండి వేయి స్తంభాల గుడి భద్రకాళి ఆలయాన్ని దర్శించుకొని తిరిగి మణుగూరు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఒకేరోజులో ఐదు ఆలయాలను దర్శించుకొని రావచ్చని తెలిపారు. పెద్దలకు వెయ్యి రూపాయలు, పిల్లలకు ఐదు వందలు మాత్రమే, ఈ సదవకాశాన్ని మణుగూరు ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా అద్దే 27 న సూపర్ లగ్జరీ బస్సుఅన్నవరం సత్యనారాయణ స్వామి అక్కడినుండి ద్రాక్షారామం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం మరియు ద్వారకాతిరుమల నుండి మణుగూరు చేరుకుంటుంది. ఈ బస్సు రాత్రి 11 గంటలకు బయలుదేరి తెల్లారి 28న రాత్రి ఒంటిగంటకు మణుగూరు చేరుకుంటుందని తెలిపారు. అయితే సూపర్ లగ్జరీ బస్సు పెద్దలకు 14 వందల రూపాయలు, పిల్లలకు7వందలు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. పూర్తి వివరాల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని కోరారు. 9959225963,7382858121,6305335304,30మంది ప్రయాణించినట్లయితే ఏ రోజైనా బస్సును ఇవ్వడం జరుగుతుంది ఆన్లైన్లో రిజర్వేషన్ చేసుకోవచ్చునని డిపో మేనేజర్ తెలిపారు.

## పలు బస్సుల రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేరుకు వినతిపత్రం అందజేత..



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రము ఇచ్చిన టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్,నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పరకాల బిక్షం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న సందర్భంలో ఇల్లందు మహబూబాబాద్ కేసముద్రం కాట్రపల్లి నాగారం గ్రామాల మీదుగా వేములవాడ దైవదర్శనానికి వెళ్లే భక్తుల కొరకు రవాణా సౌకర్యం కల్పిస్తూ మరల కొత్త బస్సు సర్వీసులను పునరు ప్రారంభించి ప్రజలకు కాలేజీలకు పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని వారు ఈ సందర్భంగా మహబూబాబాద్ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే బస్సు సర్వీసులను నడిపిస్తామని హామీ ఇచ్చారు..

## విద్యార్థులకు పుస్తకములు యూనిఫామ్ల పంపిణీ



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

విద్య సంవత్సరం 2025 ం- 2026 ప్రారంభం మరియు బడి బాట ను గురువారం పునస్కరించు కొని జిల్లా పరిషత్ హై స్కూల్ కుషాయిగూడ విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్య పుస్తకములను మరియు యూనిఫార్మ్ ల ను పంపిణీ చేసినారు. ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎం.ఈ.ఓ బాపురెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఎంతోమంది ఆదర్శవంతులను తీర్చిదిద్దాయి. ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహోన్నత వ్యక్తులను ఈ ప్రభుత్వ పాఠశాలలు మన దేశానికి అందించాయి అని మీరు పట్టుదల తో చదివి అత్యున్నత స్థానాన్ని చేరు కోవాలని ఆశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాపు రెడ్డి, మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కనకయ్య, పాఠశాల సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు... బడిలో

- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి
- ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్




మన ప్రగతి న్యూస్/ కాప్రా ప్రతినిధి

బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు తెలిపారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని బాలసంఘం మరియు ఏఐవైఎఫ్ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మల్లాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం - భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు బడిలో అనే నినాదంతో చిన్నారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపినీ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్.....బాలసంఘం కన్వీనర్ అజీమ్ పాషా లు మాట్లాడుతూ మన దేశంలో 14 సంవత్సరాలు లోపు బాల బాలికలతో ఎలాంటి పనులు చేయకూడదని బాల కార్మిక వ్యతిరేక చట్టాన్ని 1986లో దేశంలో తీసుకురావడం జరిగిందన్నారు. వారిని నిర్బంధంగా బడిలో చేర్పించాలని.. నిర్బంధ విద్య ప్రవేశపెట్టడం, బాలల పోషణకు, వారి మానసిక, శారీరక పెరుగుదలకు ఉపయోగపడే ఆహారాన్ని అందించడం లాంటి చర్యలు చేపట్టడం, వారు చేస్తున్న సంస్థల్లో యజమానుల నుండి పెనాల్టీ రూపంలో వసూలు చేసి బాల కార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుటకు అందించాలని చట్టంలో పేర్కొనటం జరిగిందన్నారు. రెవెన్యూ, కార్మిక శాఖలు పర్యవేక్షిస్తూ బాల కార్మిక కుటుంబాలలో అవేర్నెస్ తీసుకొస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని వారు అన్నారు. బాలలకు జీవించే హక్కు, విద్యాహక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపై హక్కులు ఉన్నాయని అన్నారు. సామాజిక పరిస్థితులపై మాతృమూర్తులు అవగాహన పెంపొందించుకుని బిడ్డలను సరైన రీతిలో పెంచినప్పుడే శక్తివంతులైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఏ సమాజమైతే మానవ హక్కుల్లో భాగంగా బాలల హక్కులకు భద్రత కల్పిస్తుందో ఆ సమాజమే ఉన్నత సమాజమని వారు ఉద్ఘాటించారు. బాల కార్మికులు పేదరికం వల్ల పిల్లలు తమ మనుగడ కోసమే కాకుండా తమ కుటుంబ అవసరాల కోసం పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు మూల్యంగా వారి శారీరక, మానసిక పెరుగుదల సక్రమంగా ఉండదన్నారు. వారిలో సహజంగా ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాలు నశిస్తాయని. తల్లితండ్రులు యజమానుల దగ్గర తీసుకున్న అప్పు కోసం పిల్లలని తాకట్టు పెట్టుట వలన వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. అదేవిధంగా పెద్దలు చేయాల్సిన పనుల్లో పిల్లలకు తక్కువ వేతనం వెచ్చించి పని చేయించుకోవచ్చని వారిని నియమించుకుంటారని, పిల్లలను పనిలో పెట్టుకోవడాన్ని సమాజం వ్యతిరేకించిన నాడే దీనికి పరిష్కార మార్గం దొరుకుతుందని వారు అన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పౌరులంతా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, బాబూ రావు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి బాబు, నేతలు ప్రీతం, సంజు, వికాస్ రెడ్డి, ఆఫ్రోజ్, షోయబ్, సమీర్, మోనిన్, అఖిల్, సత్యం, ఇర్ఫాన్, సల్మాన్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సక్కర్ తో ట్రంక్ లైన్ క్లీనింగ్

- నగరంలోనే తొలి సారిగా సూపర్ సక్కర్ యంత్రంతో వ్యర్థాల తొలగింపు
- రూ.8 కోట్లతో ఉప్పల్ నల్ల చెరువు - రాంరెడ్డినగర్ వరకు పనులు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరమేశ్వర్ రెడ్డికి , జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కి వివరించిన వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి



మన ప్రగతి న్యూస్/కాప్రా ప్రతినిధి

ఉప్పల్ నియోజకవర్గంలో తొలి సారిగా సూపర్ సక్కర్ యంత్రంతో ట్రంక్ లైన్ల పూడికతీత పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రూ. 8 కోట్ల నిధులతో ఉప్పల్ నల్ల చెరువు – రాంరెడ్డినగర్ వరకు ట్రంక్ లైన్ లో వ్యర్థాల తొలగింపు పనులను చేపట్టారు. ప్రస్తుతం పనులు నల్ల చెరువు నుంచి దేవేందర్ నగర్ పూర్తయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఇదే పనుల విషయమై వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి సూపర్ సక్కర్ పని తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరమేశ్వర్ రెడ్డికి వివరించారు. సీసీ కెమెరాలతో వ్యర్థాలను స్కాన్ చేసి తొలగించే మెకానిజం ఈ యంత్రం ప్రత్యేకత అని అశోక్ రెడ్డి, ఎస్ టి పి సీజిఎం సుజాత తెలిపారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత జలగం. వెంగళరావు

- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్..



మన ప్రగతి న్యూస్ / సత్తుపల్లి ఆర్సీ.

వేంసూరు మండలం గూడూరు గ్రామం లో మాజీ ముఖ్య మంత్రి, అభివృద్ధి ప్రదాత, సర్దార్ శ్రీ జలగం వెంగళ్రావు వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి మాత్రమే కాక ఉమ్మడిరాష్ట్ర అభివృద్ధి కి వెంగాళరావు చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోమిరెడ్డి,వేంసూరు మండలం, గూడూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జలగం అభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారీ బెల్లం పట్టివేత.

- 15 కింటల బెల్లం, 10 కేజీల పట్టిక, 10 లీటర్ల నాటు సార పట్టుకున్న కరకగూడెం ఎస్ఐ.
- వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ సిఐ రాజీరేడ్డి..



మనప్రగతి న్యూస్/ పినపాక నియోజక వర్గ ప్రతినిధి:

మణుగూరు ఎక్సైజ్ సిఐ రాజీరెడ్డి సమాచారం మేరకు కరకగూడెం ఎస్ఐ పివి నాగేశ్వరరావు తన సిబ్బందితో కలిసి కల్వలనాగారం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుడుంబ (నాటు సార) స్థావరాలపై తనిఖీలు నిర్వహించగా కల్వలనాగారం గ్రామానికి చెందిన కునుసోత్ సాగర్ అనే వ్యక్తి వద్ద 15 కింటల బెల్లం, 10 కేజీల పట్టిక, 10 లీటర్ల గుడుంబ పట్టుకున్నారు.పట్టుకున్న బెల్లం,పట్టిక ను మణుగూరు మండలం ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి వ్యక్తి పై కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ సిఐ తెలిపారు. అలాగే నిషేధిత నల్ల బెల్లం, పటిక, నాటుసార అమ్మిన కొనుగోలు చేసిన కఠిన చర్యలు తీసుకుమటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తుల పంపిణీ

- ఎంఈఓ కే.రఘుపతి




మనప్రగతి న్యూస్/చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్. పాఠశాలలో నూతన విద్యా సంవత్సర ఆరంభాన్ని ఘనంగా ప్రారంభించారు. కొత్తగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ కే. రఘుపతి బొకేలు ఇచ్చిఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్లు, దుస్తులు, పంపిణీ చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు విద్యార్థులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కల్పన, ఇన్చార్జి హెచ్ఎం ఎస్.రఘుపతి, బొమ్మ రాజమౌళి,బుర్ర సదయ్య, సరళ దేవి,నీలిమారెడ్డి కల్పన, శంకర్, సాంబమూర్తి, రామ్ నారాయణ, శ్రీనివాస్,ఉస్మాన్ అలీ, విజయలక్ష్మి,మౌనిక,సుజా త తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నకిలీ చీరెల తయారీ అరికట్టుటకు -తగిన కృషి చేస్తా,

- సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తా - గవర్నర్

మన ప్రగతి న్యూస్/భూదాన్ పోచంపల్లి:

చేనేత ఉత్పత్తులకు సం బంధించి నకిలీ ఉత్పత్తు లను అరి కట్టుట కై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన కృషి చేస్తానని రా ష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వ ర్మ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి లోని గ్రామీణ పర్యాటక కేంద్రం లో చేనేతలతో జరిగిన ముఖాముఖి సమావే శం లో గవర్నర్ మాట్లాడుతూ ఇక్కడ కళా నైపుణ్యం ప్రశ స్తనీయమైంది అన్నారు. చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తానని పేర్కొన్నారు.రాష్ట్ర చేనేత ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక చేనేత ఉత్ప త్తిదారుల సంఘం అధ్య క్షుడు భారత లవ కుమా ర్, తదితరులు ప్రసంగిం చారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
శుక్రవారం
13.06.2025

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

• ఎమ్మెల్యే బండారి



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలను గురువారం పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మన దేశానికి ఎంతోమంది మేదస్సు కలిగిన మేధావులను అందించినవి. ప్రభుత్వ పాఠశాలలు విశాలమైన క్రీడా ప్రాంగణము లను కలిగి మరియు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులను కలిగి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని మెరుగుపరుస్తున్నవి. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు దేశంలో అత్యున్నత స్థాయి సర్వీస్ అయినా ఐఏఎస్, ఐపిఎస్ లను సాధించిన వారు ఎందరో ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా పోటీ పరీక్షలలో అర్హత పొందిన సిబ్బంది ఉంటారు. మీరు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదల తో ఏకాగ్రతతో చదివి అత్యున్నత స్థానాన్ని చేరు కోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ సంతోష, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అలాగే స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, చారి, బాలయ్య గౌడ్, జైపాల్ నాయుడు, భూపాల్ గౌడ్, కరుణాకర్, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం..



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

అమీనాపురంలో శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయం శుక్రవారం నుండి సోమవారం వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అభిషేకంతో మొదలై,14 వ తారీకు శనివారం నాడు హోమాలు, ధ్వజారోహణము,ఆదివారం నాడు స్వామి వారి కళ్యాణం, మహా అన్నదానం,స్వామివారి ఊరేగింపు సాయంత్రం 4 గంటలకు మొదలై మోహన్ టాకీస్ వరకు ఉంటుంది. సోమవారం 16వ తేదీ చక్రస్నానం,పుష్పయాగం హోమాలు పూర్ణాహుతి ఉంటుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణ కృప కటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం మురళి,కోశాధికారి కొయ్యగూరి యాకూబ్ రెడ్డి, ఆలయ కమిటీ బాధ్యులు అంబటి మహేందర్ రెడ్డి, బాణాల నాగరాజు కోరారు..

# ఘనంగా పాఠశాలలు పునః ప్రారంభం మామిడి తోరణాలు, పూలతో పాఠశాల అలంకరణ..

- పుష్పగుచ్చాలు అందజేసి విద్యార్థులు,తల్లిదండ్రులు ను స్వాగతించిన తాళ్లపూస పల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందయు
- తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ సందర్శించిన ఎంపీడీఓ క్రాంతి



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా మండలంలోని తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఆధ్వర్యంలో పాఠశాలను మామిడి తోరణాలు,వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు.నూతన విద్యా సంవత్సరం (2025-26) ప్రారంభం సందర్భంగా పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరైన కేసముద్రం ఎంపీడీవో క్రాంతి,ఇతర అధికారుల ను, గ్రామ పెద్దలు,పుర ప్రముఖులను,విద్యార్థినీ విద్యార్థులను,తల్లిదండ్రు లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య తో పాటు ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో క్రాంతి విద్యార్థులకు చక్కని సలహాలు సూచనలు అందజేయడంతో పాటు వారికి ప్రభుత్వం అందజేసిన ఉచిత యూనిఫామ్,పాఠ్య పుస్తకములు,నోట్ బుక్కులు పంపిణీ చేశారు.అనంతరం ఎంపిడిఓ క్రాంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆప్ కమిటీ చైర్మన్ నరేటి మల్లేశ్వరి,పాఠశాల శ్రేయోభిలాషి నరేటి కొమురయ్య,కందుకూరి దాసు,మాజీ ఎస్ఎంసి చైర్మన్ దుస్స సుధాకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే రేవూరి పై తప్పుడు ప్రచారం

- పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఒకటే
- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్



మన ప్రగతి న్యూస్/ ఆత్మకూరు:

పరకాల నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు,దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలతో భయభ్రాంతులకు గురవుతున్న పరకాల ప్రజలకు నేను మీకు అండగా ఉంటాను అవినీతిని అంతం చేస్తామని పంతం పట్టిన రేవూరి ప్రకాష్ రెడ్డిని 15 పక్షం రోజులనే ఎమ్మెల్యే గా గెలిపించారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు.ఆత్మకూరు మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో కరుడుగట్టిన భూకబ్జాదారులను, కమ్యూనిస్టులను మట్టికరిపించి ముచ్చటగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అక్కడి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నియోజకవర్గానికి ప్రభుత్వ నుంచి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేసిన చరిత్ర రేవూరి ప్రకాష్ రెడ్డి దని అన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆత్మకూరు మండలంలోని రెండు గ్రామాలు పెంచికలపేట,కామారం ఎస్సీ కార్పొరేషన్ నుంచి దళితులకు వ్యవసాయ భూములను,అనేక సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర ఎమ్మెల్యే రేవూరి కుంది.గత పది సంవత్సరాలుగా పరకాల నియోజకవర్గంలో టిఆర్ఎస్ నేతల అరాచకాలు,అక్రమాలు భూకబ్జాలు దాడులు దౌర్జన్యాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సమయంలో నేను మీకు అండగా ఉంటా అభివృద్ధి చేస్తానని ముందుకు వచ్చిన నేత రేవూరి ప్రకాష్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పరకాల నియోజకవర్గంలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూలును నిర్మాణం చేయడంతో పాటు కోట్లాది రూపాయలతో సిమెంటు రోడ్లు,బిటి రోడ్లకు నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే రేవూరి కే దక్కుతుందన్నారు. అవినీతిపరులను తన చింతకు రాకుండా పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ అందిస్తున్న ఘనత రేవూరి దే అన్నారు. నీతి నిజాయితీగా ఉన్నవారికి అండగా నిలుస్తూ పరకాల నియోజకవర్గ ప్రజల ఆదరభిమానాలను చూడగొంటున్నారు. ఓరువలేని ప్రతిపక్షాలు, కొందరు వ్యక్తులు పదవులు కోల్పోయిన కొందరు కుట్ర చేసి తప్పుడు ప్రచారాలు చేస్తే పరకాల నియోజకవర్గంలోని ప్రజలు తిప్పికొడతారన్నారు. పరకాల నియోజకవర్గంలో ఏ వర్గం లేకుండా అందరూ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరి నేతల మాట ఒకటే ఒకే బాటగా సాగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీరామ్,వివిధ మండలాల అధ్యక్షులు అప్పం కుమారస్వామి,దొమ్మటి కృష్ణకాంత్,మండల ఉపాధ్యక్షులు రాఘవ, రాజకుమార్ ప్రధాన కార్యదర్శి వినయ్, వెంకటేష్ నాయకులు సుమన్, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేస్తున్న....

• ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి



మన ప్రతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ఆదేశానుసారం మండల పరిధి చంద్రుపట్ల గ్రామంలో గురువారం ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి 32 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కల నెరవేరలేదని,ఇండ్లు కట్టుకోటం కోసం అందరూ ఎదురు చూశారని, అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సొంత ఇంటి కల నెరవేరుతుందని, అందుకు మన స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కృషి తో నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు కాగా, అందులో మన కల్లూరు మండలానికి 756 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు మనమంతా మన ఎమ్మెల్యే మట్ట దంపతులకు రుణపడి ఉండాలని,అందుకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే కి కానుక ఇవ్వాలని కోరారు. మంజూరి పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టి,అధికారుల ఇచ్చిన కొలతల తో ప్రభుత్వ నిబంధనల మేర త్వరగా పూర్తిచేసుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. ఇంటి నిర్మాణం నాలుగు దశల్లో పూర్తి చేయాలని బేస్ మట్టం పూర్తికాగానే మొదటి దశలో బిల్లు వేస్తారని, స్లాబ్ లెవెల్ నిర్మాణంతో రెండో దశలో బిల్లు, స్లాబ్ వేసిన తర్వాత మూడో దశ బిల్లు, ఇంటి నిర్మాణం మొత్తం పూర్తి అయిన తర్వాత నాలుగో దశలో మొత్తం కలిపి ఐదు లక్షల రూపాయల బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ లక్ష్మణ్ రావు,సొసైటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, కల్లూరు మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,నాయకులు కుక్కా వేలాద్రి, ముత్తయ్య, అప్పారావు, జినుగు విజయదాసు,చంద్రుపట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పాఠ్య పుస్తకాల పంపిణీ



మన ప్రగతి న్యూస్ యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 - 2026 విద్యా సంవత్సరముకు గాను విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్,పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు విద్యార్థిని,విద్యార్థులకు గురువారం రోజున పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండమడుగు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం 100% రిజల్ట్ సాధించాం మీ పిల్లలకు ఎటువంటి లోటు లేకుండా మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తాం ప్రైవేట్ స్కూళ్లకు పంపించే బదులు ప్రభుత్వ స్కూలుకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ ఎరకల నవ్య,మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య,కనకబోయిన రాజ మల్లేష్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు,

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ గత కొన్ని రోజుల అవుతున్న స్పందించని అధికారులు..

మన ప్రగతి న్యూస్/హత్నూర:



సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల12వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి కథ కొన్ని రోజులు గడిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు, ఈ సందర్భంగా కాసాల గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి మిషన్ భగీరథ తాగునీటి పైప్ లైన్ లీకేజ్ త్రాగు నీరు వృదాగా పోతున్నాయని అధికారులకు మొరపెట్టుకున్న ఏమాత్రం స్పందిస్తాలేరని ఆరోపించారు, మంచినీటి తాగడానికి సరిపోయే నీళ్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు, వచ్చేది వర్షాకాలం కావడంతో కలుషితమైన నీటిని త్రాగినట్టయితే అనారోగ్యాలకు గురవుతామని గ్రామస్తులు వాపోయారు, కలుషితం నీరు తాగడంతో డయేరియా. మలేరియా. వాంతులు విరోచనాలు గురవుతామని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ ను మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు,

ఈ విషయంపై కార్యదర్శికి వివరణ కొరగా

కాసాలకు వెళ్లే మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ విషయమై పంచాయతీ కార్యదర్శి స్వప్నకు వివరణ కోరగా నా దృష్టికి వచ్చిందని వాస్తవమేనని త్వరలోనే మన బతుకులు చేయిస్తానని ఆమె అన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో పాల్గొన్న..ఎమ్మెల్యే రాగమయి దయానంద్



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

సత్తుపల్లి పట్టణంలో గల జలగం నగర్ అంగంవాడీ భవనంలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. అనంతరం సుమారు 20 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస,కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంలు,పలక, బలపములు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు, గర్భిణీలకు,బాలింతలకు నాణ్యమైన పోషక ఆహారం, చిన్నారులకు అంగన్వాడీ టీచర్ల ద్వారా ఆట పాటలతో పాటు ఆహ్లాదకరమైన మంచి చదువు అందిస్తున్నామన్నారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రిలు బట్టి,తుమ్మల, పొంగులేటి, కి ధన్యవాదాలు తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఆహ్లాదకరమైన ఆటపాటలతో, అమ్మ ఒడిలాంటి కమ్మని ప్రేమని అందిస్తూన్న ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు,అంగన్వాడి టీచర్లు, ఆయాలకు మట్టా రాగమయి దయానంద్ అభినందించారు. సుమారు 20 మంది చిన్నారులకు జలగం నగర్ అంగన్వాడి కేంద్రంలో స్వయంగా అక్షరాభ్యాసం చేయించి చిన్నారులకు అక్షింతలు వేసి, బొట్టు పెట్టి వారి చదువు భవిష్యత్తు మంచిగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్లు, సత్తుపల్లి పట్టణ అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి ఆయాలు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by medaraboina srinivas Gangaputra street, Nersampet, Dist:Warangal, Telangana -506132. Phone 8341423389. Mail id: manapragathinews@gmail.com.rni, TEL.TEL/2014/56375

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక

శుక్రవారం
13.06.2025

## భూ భారతిని రైతులసద్వినియోగపరుచుకోవాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ మానస పుత్రిక భూభారతి
- కాంగ్రెస్ నాయకుడు రాజేష్



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ను రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ కోరారు ఈనెల 13వ తారీకు నుండి 16వ తారీకు వరకు జగన్నాధపురం రెవెన్యూ పరిధిలో లో జరగనున్న భూభారతి రెవిన్యూ సదస్సులో రైతులు వారి యొక్క భూ సమస్యలపై దరఖాస్తులు చేయాలని ఆయన అన్నారు దశాబ్దాల తరబడి పరిష్కారం కానీ భూ సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అత్యంత పకడ్బందీగా ప్రతిష్టాత్మకంగా భూభారత్ చట్టం ను మేధావులతో కలిసి రూపొందించారన్నారు కావున రైతులందరూ సమస్యలపై దరఖాస్తు చేసుకొని సద్వినియోగపరచుకోగలరని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వ మానస పుత్రిక భూభారతి చట్టం అన్నారు

## గాంధారి మండలంలో మన ఎమ్మెల్యే మదన్మోహన్ పరామర్శ



మన ప్రగతి న్యూస్/ ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇటీవల గాంధారి మండలంలో పలు గ్రామాలలో మరణించిన వారి కుటుంబాలను మరియు అనారోగ్య కారణాల వల్ల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ వారి వెంబడ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, పుస్తకాల పంపిణీ



మన ప్రగతి న్యూస్/ ఏన్కూర్:

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు దుస్తులు, అచ్చు పుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తాసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు హాజరై, విద్యార్థులకు దుస్తులు, టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శేషగిరిరావు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని బాగా చదువుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య, ఉపాధ్యాయులు రాఘవరావు, శ్రీధర్, భీమ్ సింగ్, రాంబాబు, శ్రీరామ్మూర్తి, చంద్ర ప్రకాష్, శంకర్రావు, నరసింహారావు, వీరయ్య, వర్జీనియా, సులోచన, విజయలక్ష్మి, కస్తూరి, కృష్ణవేణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ జి.వెంకట్ లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సురేందర్



మన ప్రగతిన్యూస్/ ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన గూల విఠల్ కుమారుడు గత కొన్ని రోజుల క్రితం అమెరికాలో మృతిచెందాడు. అతని మృత దేహం ఇండియా కు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. గురువారం నాడు దశ దిన కార్యక్రమాన్ని నిర్వహించిన ఈ సందర్భంగా మృతుని కుటుంబ నివాసానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే సురేందర్ మృతుని చిత్రపటానికి పూల మాల వేసి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుని ఆత్మ శాంతి చేకూరాలని కోరారు. అలాగే మృతుని కుటుంబానికి అన్ని విదాల ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆదిమూలలం సతీష్ కుమార్, ముదాం సాయిలు, శ్రవణ్ సాయిలు, నాగం సురేందర్, భుచ్చన్న, మంగా రెడ్డి, గంగా రెడ్డి, గోలి వసంతం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం

- ఎం.పి.యు.పి.ఎస్ కాప్రా పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ స్కూల్ యూనిఫామ్ పంపిణీ
- స్వర్ణరాజ్ శివమణి కాప్రా కార్పొరేటర్



మన ప్రగతి న్యూస్ /కాప్రా ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం పురస్కరించుకొని గాంధీనగర్ లోని ప్రభుత్వ ఎం.పి.యు.పి.ఎస్ కాప్రా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రామ్ రెడ్డి స్థానిక బస్తీ పెద్దలు, ఏ.ఏ.పి.సి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి హాజరై విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ మరియు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ - పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ లో విప్లవ్వాత్మకమైన మార్పును తీసుకొచ్చారన్నారు. విద్యాకమీషన్ చైర్మన్ గా ఆకునూరి మురళి నియమించిన రాష్ట్ర సర్కార్గతంలో లాగా కాకుండా ఈ విద్యాసంవత్సరం నుండి విద్యార్థులకు ప్రారంభ రోజునే పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు స్కూల్ యూనిఫామ్ అందజేయాలని సంకల్పించి పాఠశాల ప్రారంభ తేదీ కంటే ముందే ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేశారని కొనియాడారు. ప్రయివేటు ప్రీ ప్రైమరి విధానం వలన తల్లిదండ్రులకు ఆర్థిక భారం పెరుగుతుందని ఈ విద్యా సంవత్సరానికి సర్కార్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించి నర్సరీ, ఎల్ కే జి, యూకేజి తరగతులు ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికభారం తగ్గి బాల్య దశ నుండే విద్యార్థులకు చురుకైనా-మెరుగైన విద్యావిధానానికి 210 పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులిచ్చిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తన దృష్టికి తీసుకొచ్చిన మూత్రశాలల రిపేరు, పవర్ బోర్ రిపేర్ సమస్యలపై తక్షణమే స్పందించి వాటర్ డిపార్ట్మెంట్ ఏఈ రోహిత్ ని పిలిచి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలకు ఆదేశించారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో ప్రమాధకరంగా వాలిన చెట్ల కొమ్మలను తొలగించవసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రతీ నెల మొదటి వారంలో పాఠశాల పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ - మన రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఆధునిక విధానానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, విద్యా భోధనవిధానం పై విద్యాశాఖ ఎప్పటికప్పుడు పాఠశాలల తనికీలు నిర్వహించనున్నారని తెలిపారు. తమ ఆహ్వానము విచ్చేసి, పాఠశాల మౌలిక సమస్యలపై తక్షణమే స్పందించి సత్వర చర్యలకు ఆదేశించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కి, సమావేశంలో పాల్గొన్న స్థానిక బస్తీ పెద్దలు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులుకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు- గాంధీనగర్ బస్తీ పెద్దలు, గాంధీనగర్ వెల్ఫేర్ మరియు యూత్ అసోసియేషన్ ల ప్రతినిధులు శ్రీ ఎన్ మహేష్, ఎమ్ బాలమ్మ(మాజీ కౌన్సిలర్), కురునెల్లి వెంకట్, పవన్ కుమార్, జి సత్యనారాయణ, టి శ్రీహరి, బి రాకేష్, జి హరి, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి ప్రసన్న, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు అంజమ్మ, బాలరాజ్, వేణుమాధవ్, మంజుల, రాఘవేందర్ గౌడ్, శ్రీవల్లి, రమ, దయానంద్ పాల్గొని పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్ మధ్యాహ్న భోజన వంట సిబ్బందికి ప్రభుత్వ నూతన వంట సామాగ్రీ అందించారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుంది..

- కేసముద్రం మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్లో జరిగిన తల్లిదండ్రుల - ఉపాధ్యాయ సమావేశంలో పాల్గొన్న కేసముద్రం మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు పెద్ద పెద్ద హోదాలలో ఉన్నారన్నారు..ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ పెంచడానికి మేమంతా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకుబ్యాడ్జీలను ఇంకా ఇతరత్రా అవసరాలను చేర్చడానికి మేము ముందుంటామన్నారు. ఈ సంవత్సరం ఎస్ఎస్సి లో 100 శాతం ఫలితాలు సాధించినందుకు ప్రధానో పాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను అభినందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రచారం కోసం ముద్రించిన కరపత్రాలను మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి గారు ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలంటే బడుగు బలహీన వర్గాల పాఠశాల అనుకోకూడదని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నారు...గొప్పలకు పోయి ఆర్థికంగా నష్ట పోకూడదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించడం మన హక్కుగా,బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలి. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు ఒకరిని చూసి ఒకరు స్టేటస్ కి పోయి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వారికి చదువు ఒక భారంగా మారుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల నుండి బయటపడి అందరూ ప్రభుత్వ విద్యను పొందాలి అన్నారు. ఈ కార్యక్రమం లో ఈ సంవత్సరం పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ శాలువాతో సన్మానించడమైనది. అలాగే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ ఎండి సలీమా,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## రెండేళ్ల తర్వాత ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం



మన ప్రగతి న్యూస్/ ఏన్కూర్:

ఏన్కూరు మండలం రాజుపాలెం ప్రాథమిక పాఠశాల గురువారం పునః ప్రారంభమైంది. రెండేళ్లుగా విద్యార్థులు లేకపోవడంతో ఈ పాఠశాల మూత పడిన సంగతి తెలిసిందే ఎట్టకేలకు ఈ పాఠశాల మళ్లీ తెరుచుకుంది. ఈ పాఠశాలను సి ఎం ఓ రాజశేఖర్, ఎం ఇ ఓ రహీంబీ, హై స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే సైదయ్యతో కలిసి ప్రారంభించారు. ప్రస్తుతం 23 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చేరారు. వీరందరికీ యూనిఫామ్స్, నోట్ పుస్తకాలు, టెక్స్ట్ బుక్స్ అందజేశారు. వంట మనిషిని ఏర్పాటు చేసి మధ్యాహ్నం భోజనం సైతం వండించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని సి ఎం ఓ రాజశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు, ఏ ఏ పి సి చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## బిజిగిరిషరీఫ్ లో అమ్మ మాట- అంగన్వాడి బాట



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్2 గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో 'అమ్మ మాట అంగన్వాడి బాట' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రానికి పిల్లలని పంపిస్తే పిల్లలకు పోషకాహారం అందిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంగ్లీష్ బోధన అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మా, సువర్ణ ,మణెమ్మ, తల్లులు, ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యేను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



మన ప్రగతి న్యూస్ /ఎల్లారెడ్డి

జుక్కల్ నియోజకవర్గం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస గృహంలో బుధవారం రాత్రి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ను జుక్కల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రూసేగాం భూమయ్య నాయకులు కలుసుకుని శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనారోగ్యంతో చికిత్స పొంది నివాస గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సమాచారం తెలుసుకొనిఎమ్మెల్యేను మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లొ మండల అధ్యక్షులు సర్వగళ్ళ రవీందర్ ఆయిల్ వార్ మారుతికే మై పాల్ అంబయ్య వున్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
శుక్రవారం
13.06.2025

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతోనే పల్లెలు పట్టణాలు అభివృద్ధి చేస్తా

- శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గం లోని పల్లెలు పట్టణాలు అభివృద్ధి తోపాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి పేర్కొన్నారు. గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని విష్ణుపురం గ్రామంలో (హరిజన కాలనీ) రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు, లక్ష్మీనారాయణ పురం గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్ లాంటి సదుపాయాలు గ్రామ తో అవసరం అన్నారు. హరిజన వాడలలో నివసించే ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పించేందుకు అభివృద్ధి పనులు పనులను నాణ్యతతోవేగంగా పూర్తిచేయాలనే అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీల నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారని వారి విమర్శలను పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి, చెన్నూరు గ్రామాల్లో అసంపూర్తిగా మిగిలి ఉన్న రిజర్వాయర్ పనులను పూర్తిచేసి సాగు నీరు అందించి ఈ ప్రాంత వ్యవసాయాన్ని సృశ్యామలం చేసేందుకు తాను కృషి చ్చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఎస్ ఎల్ మండల అధ్యక్షుడు గాదపాక భాస్కర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బీసు లలిత, వీరమనేని యాకాంతారావు, పోగు శ్రీనివాస్, బుర్కా కుమార్,గిలకత్తుల సుధాకర్ గౌడ్,నాయకులు బాలగాని యాకయ్య గౌడ్, జొన్నల సోమిరెడ్డి, మజ్జిగ కొమురయ్య, పోగు చిరంజీవి గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం..

- వైద్యుల, సిబ్బంది కొరత తో, మందులు లేక రోగులు అవస్థలు పడుతున్నారు
- జమ్మికుంట ఆసుపత్రి సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాల పరిస్థితి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. అందుబాటులో ఉన్న వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో ఉన్న ఇబ్బందులు, సమస్యలను తెలుసుకున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రధానంగా జమ్మికుంట ఆసుపత్రిలో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మందులు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆసుపత్రులలో వివిధ విభాగాలకు సంబంధించిన వాటిలో వైద్యులు ఉంటే అవసరమైన పరికరాలు లేవని, పరికరాలు ఉంటే వైద్యులు లేరన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకుని వచ్చే నిరుపేద ప్రజలకు ఇక్కడ అనేక చేదు అనుభవాలు ఎదురవుతున్నాయని,వైద్యం కోసం గోస పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు, ఇబ్బందులను గాలికి వదిలేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, ఇబ్బందులను తొలగించడానికి కృషి చేయాలని, అలాగే వైద్యుల, సిబ్బంది కొరతను తీర్చడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, రమా రెడ్డి, అప్పం మధు, కైలాసకొటి గణేష్, పల్లపు రవి, మోతె స్వామి, అశోక్, శ్రీవర్తి ప్రవీణ్, యగ్గని చందు, మోడం రాజు, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, కొమ్ము అశోక్, బూరుగుపల్లి రాము, కనుమల్ల లక్ష్మి, కేశపురం శ్రావణి, ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవిందర్, రామస్వామి, ఉడుగుల మహేందర్, శరత్, విజయ్, శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

మన ప్రగతి న్యూస్ /ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకున్న సాతెల్లి గ్రామానికి చెందిన ఎరుకల బాలమని కి లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మరియు గ్రామ నాయకలు స్వయంగా ఇంటికి వెళ్లి పంపిణీ చేయటం జరిగింది లబ్ది దారులు ఎమ్మెల్ మదన్ మోహన్ సర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాతేలీ విలేజ్ ప్రెసిడెంట్ నాగరాజు. యూత్ ప్రెసిడెంట్ గంగాధర్ ఇంద్రమ్మ కమిటీ రాజు కూర్న బాలకృష్ణ బ్యాగరి ప్రశాంత్ మంగలి మషయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్ట్ ని పరామర్శించిన.. సిడిపిఓ నిర్మల జ్యోతి



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై కుడి కాలికి తీవ్ర గాయమైన ప్రముఖ పత్రిక జర్నలిస్టు ఉబ్బన బాబురావు ని ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి గురువారం తన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. విధి నిర్వహణలో భాగంగా వార్త సేకరణ కోసం నిరంతరం రోడ్లపై తిరిగే జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక స్పృహ కోసమే కాకుండా తమ కుటుంబం గురించి ఆలోచించాలని సూచించారు. జర్నలిస్ట్ బాబురావుని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సలహా, సూచనల మేరకు తగు జాగ్రత్తలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని అన్నారు. గురుకుల పాఠశాల మాజీ ప్రిన్సిపల్ నాగరాజు, మదర్ తెరిసా ఫౌండేషన్ అధిపతి బాబురావు, పులిచింతల ఏఈ రమేష్, ఖమ్మం ఎసిపి కార్యాలయం హెడ్ కానిస్టేబుల్ అశోక్, కారేపల్లి ప్రధానోపాధ్యాయుడు శ్రీను నాయక్, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి రామారావు, మాజీ జడ్పిటిసి మేకల కృష్ణ, మాజీ ఎంపిటిసి దామల రాజు, మాజీ వార్డు మెంబర్ కాంతారావు, కల్లూరు ఏసిడిపిఓ రత్తమ్మ, సూపర్వైజర్లు సుజాత, భవాని, పద్మ మరియు గ్రామస్తులు బంధువులు తదితరులు పరామర్శించారు.

## పంటల అవగాహన పై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

మన ప్రగతి న్యూస్/ నెల్లికుదురు:



మండల కేంద్రం నెల్లికుదురు రైతు వేదికలో మల్యాల కెవికే, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఏవో యాస్మిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు కిషోర్ కుమార్ రాంబాబు ఏడిఏ శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ.. పంటల మార్పిడిచేపట్టి ప్రత్యామ్నాయ పంటలు పండించాలని,పంటలలో నత్రజని వాడకం తగ్గించాలని రైతులకు సూచించారు.ఎం ఏ ఓ షేక్ యాస్మిన్ అధ్యక్షతన గురువారం జరిగింది. దీనికి వారు హాజరై పలు సూచనలు చేశారు.ఎ ఒ యాస్మిన్ మాట్లాడుతూ..సేంద్రీయ సాగు వైపు రైతులు దృష్టి సారించాలన్నారు.సస్యరక్షణ చర్యలను నిరంతరం పాటించాలని సూచించారు.కార్యక్రమంలో ఏఈవోలు ప్రవీణ్, చందన, రవి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట - అంగన్వాడి బాట

మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా కిచెన్ గార్డెన్,పెరటి తోటల ప్రాముఖ్యత గురించి,ప్రీస్కూల్ నమోదు గురించి,ప్రీస్కూల్ అంగన్వాడి కార్యక్రమాలు ఆట,పాట ద్వారా విద్యను అందిస్తారని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడి,నరసింహ,సూపర్వైజర్ లలిత,టీచర్లు రాధిక,శ్యామల,ఏఎల్ఎంఎస్ కమిటీ సభ్యులైన అంజలి మరియు తల్లులు పాల్గొనడం జరిగింది.

## గవర్నర్ చే చేనేతలకు భీమా, పొదుపు పథకం చెక్కుల పంపిణీ

మన ప్రగతి న్యూస్/భూదాన్ పోచంపల్లి:



యాదాద్రి భువనగిరి జి ల్లా, భూదాన్ పోచంపల్లి లో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదు గా పలువురు చేనే తలకు భీమా, పొదుపు ప థకం సంబంధించిన చె క్కులను గురువారం నా డు పంపిణీ చేయడం జరి గింది.

చేనేత భీమా, పొదుపు పథకం కు సంబంధించిన చెక్కులను పోచంపల్లి సందర్శించిన సందర్భంగా గవర్నర్ పంపిణీ చేయబడడం జరిగింది.

## శ్రీసరస్వతి శిశు మందిరాలు సంస్కృతి ,సంప్రదాయాలకు నిలయాలు...

టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య

విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి

మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ నూతనభవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్, పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే శ్రీ సరస్వతీ శిశు మందిరాలు మన సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని అలాంటి సంస్థలను మనం కాపాడుకున్నప్పుడే మన మనుగడ ఉంటుందని పూర్వ విద్యార్థుల ఆధారంగా మరియు ,పోషకుల ఆధారంగా విద్యతో పాటు అభివృద్ధి కూడా సాధిస్తున్నామని అందులో భాగంగానే జమ్మికుంట పట్టణంలో నూతన ప్రారంభించామని వారు అన్నారు.రానున్న రోజుల్లో కార్పొరేట్ విద్యకు అనుగుణంగా శ్రీ సరస్వతీ శిశు మందిరాలను తీర్చిదిద్దామని ఏ అవసరం ఉన్న నాకు తెలియచేయాలని ఎమ్మెల్సీ కొమురయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి మంతెన హేమలత, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, పూర్వ విద్యార్థి సునీత శ్రీ సరస్వతీ విద్యాపీఠ సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు, తేళ్ళ రాజమౌళి, కాటం రవీందర్ ,డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆవాల రాజారెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి, కర్ర సంజీవరెడ్డి,ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, చదువు కిరణ్ కుమార్ రెడ్డి, పాకాల రవీందర్ రెడ్డి, ముక్క జితేందర్ గుప్తా, చిదురాల భాస్కర్, ఆకుల రాజయ్య, నల్ల దేవేందర్ రెడ్డి, శీల జయప్రకాష్, బాదం రమేష్, సుధాకర్ రావు,గుంటి శ్రీనివాస్ , సదానందం ,రాజు, సంపత్ రావు మరియు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ ఆచార్యులు విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో బూట్ క్యాంపును విజయవంతం చేద్దాం



మనప్రగతి న్యూస్/ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:

జోగులాంబ గద్వాల జిల్లాలోని స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లావాసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ క్యాంప్లో అక్షరం విద్య ఆరోగ్యం, మరియు ఆర్థిక సాధికారత వంటి కీలక అంశాలపై చర్చించబడుతుంది. ఇది సమాజ సాధికారత దిశగా ఒక గొప్ప అడుగు అవుతుంది. ముఖ్య అతిథి గా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ రిటైర్డ్, వి ఆర్ ఎస్ అనంతరం స్వేరో ఉద్యమ మార్గదర్శకులు

మీ అందరి ఉత్సాహపూరిత ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.స్థలం: జయశంకర్ అకాడమీ, జంగిడిపురం, వనపర్తి 509103 దయచేసి ప్రతి ఒక్క స్వేరో మరియు ఇతర సామాజిక ఉద్యమ నాయకులు అందరూ కూడా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం స్వేరో ను ముందుకు తీసుకెళ్లి దిశగా ఈ బూట్ క్యాంప్ ను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా వచ్చి ప్రత్యేక అక్షరం, ఆరోగ్యం, మరియు ఆర్థికం మరియు ఆత్మగౌరవం తదితర అంశాల గురించి ఈ బూత్ క్యాంపులో చర్చించడం జరుగుతుంది కాబట్టి అందరు కూడా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నామని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండారి సునంద్ అన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు భిక్షపతిని పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

కొడకండ్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భిక్షపతి ఇటీవల



రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండలోని శ్రీనివాస హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సంగతి తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడడి ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అతనికి మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చూడాలని సూచించారు. భిక్షపతి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఎటువంటి అవసరమైనా తక్షణమే సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీకి నిబద్ధతతో పని చేస్తున్న నేతలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. భిక్షపతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీకు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఆమె వెంట కొడకండ్ల మాజీ సర్పంచ్ మధుసూదన్ తదితరులు ఉన్నారు.

జిల్లా ప్రగతి
RNI-TEL/2014/56375
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక



# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు లబ్ధి..ప్రణవ్..

**- పట్టణాల్లో,గ్రామాల్లో పండగలా ముగ్గు పోసే కార్యక్రమం..**

**- పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేసిన ప్రణవ్.**



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసే కార్యక్రమానికి హాజరవుతుండడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం సింగాపూర్,జూపాక గ్రామాల్లో 20 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు మిఠాయిలు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి,మంత్రులకు,నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్లలో ఇళ్లు,రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజల నుండి డిమాండ్ వచ్చిన వాటిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులను గుర్తించి రాజకీయలకు అతీతంగా ఇల్లు ఇస్తున్నామని అన్నారు.మొదటి విడతలో ఇళు రాని వారు రానున్న 3 నెలల్లో మరో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతుందని ఎవరు ఆధర్యపడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు నూతన బ్యాంకు రుణాలు అందించాలి



మన ప్రగతి న్యూస్/ కొత్తగూడ

వర్షాకాలం సాగు చేస్తున్న రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు సరిపడా పంటలు ఉన్నవారి సకాలంలో అందించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పూణెం ప్రభాకర్ అన్నారు నేడు కొత్తగూడ ఎమ్మార్వో ఆఫీస్ ముందు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు.అర్హులైన రైతులందరికీ నేటికీ రుణమాఫీ వర్తింప చేయలేదని లక్షలాదిమందికి రైతు భరోసా అందించడం లేదని ఆరోపించారు స్కేల ఫైనాన్స్ నిబంధన ప్రకారం రైతులకు పంట రుణాలను బ్యాంకుల నుండి ఇప్పించడంలో ప్రభుత్వాలకు అధికారులకు చిత్తశుద్ధి కరువైందని అన్నారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చెప్తానని చెప్పిన మోడీ సర్కార్ ఆ మాట తప్పిందని అన్నారు వ్యవసాయ మార్కెట్లను రద్దు చేయడానికి నూతన ముసాయిదాన్ని తీసుకొచ్చారని దానిని దేశ ప్రజలు రైతాంగం తిరస్కరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోడు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి రైతాంగం పై పెట్టిన అక్రమ కేసులను వేషరతుగా ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 9నుండి 16 వరకు మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో ఆందోళన నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి ఈగ బిక్షం డివిజన్ ఉపాధ్యక్షులు సిద్దరపోయిన పాపయ్య జిల్లా నాయకులు కంగాల పాపయ్య మండల కార్యదర్శి ముద్రబోయిన కొమ్మాలు కోసం రంగయ్యతదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలు ప్రారంభమైన శుభవేళ

**జి.డి.ఆర్ పాఠశాలలో వినూత్న కార్యక్రమం - పాఠశాల వ్యవస్థాపకులు నర్సింహా రెడ్డి విజయలక్ష్మి- పాఠశాలలో పిల్లల చేత తల్లిదండ్రులకు పాదపూజ - పిల్లలను గులాబి పువ్వులతో ఆశీర్వదించిన తల్లిదండ్రులు- నూతనంగా ఏర్పాటు చేసిన ఆటస్థలం ప్రారంభించినారు**



మనప్రగతి న్యూస్/ గజ్వేల్ రూరల్:రాష్ట్ర మంతటా పాఠశాలలు ప్రారంభమైన శుభవేళ గజ్వేల్ జి.డి.ఆర్ పాఠశాల యాజమాన్యం వినూత్న కార్యక్రమానికి తెర లేపింది. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని జి.డి.ఆర్ పాఠశాలలో మొదటిరోజు పిల్లలతో పాటు తల్లిదండ్రులను కూడా పిలిపించి, పిల్లలచే తల్లిదండ్రులకు పాదపూజ చేయంచి, గులాబి రెక్కలు పిల్లల నెత్తిన చల్లించి ఆశీర్వాదాలు ఇప్పించిన పాఠశాల వ్యవస్థాపకులు నర్సింహా రెడ్డి విజయలక్ష్మి. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆనందం ఐశ్వర్యం తృప్తి భోగం యోగం అంతా బిడ్డలా క్షేమంలోనే ఉన్నాయని పెంపకంలో తేడాలుండొచ్చు కాని తల్లిదండ్రుల మమకారంలో వివక్షకు తావు ఉండదని తల్లిదండ్రుల దృష్టి బిడ్డలకు వెలుగుదారి పరుస్తుందని తల్లిదండ్రుల సంకల్పం బిడ్డలకు శ్రీరామరక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ మాట్లాడుతూ.. అమ్మ ప్రాణం పోసి రూపమిస్తే ఆరూపాన్ని తీర్చిదిద్ది వ్యక్తిత్వమిచ్చే శక్తి నాన్నకున్నదని చెప్పారు. అమృతం దొరికితే పంచుకునేవాళ్ళు దేవతలైతే అదే అమృతం దొరికితే పిల్లలకు పెట్టేవాళ్ళు అమ్మానాన్నలని అన్నారు. తల్లిదండ్రులను అగౌరవపరచే ఈ సమాజంలో ఇలాంటి కార్యక్రమం వల్ల చిన్నప్పటి నుండి పిల్లల్లో తల్లిదండ్రులన్న దైవ సన్నిభులు అనే భావన ఏర్పడుతుందన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఆటస్థలాన్ని విజయలక్ష్మి నరసింహా రెడ్డి దంపతులు రిబ్బెన్ కట్ చేసి ప్రాంభించారు.ప్రిన్సిపాల్ వల్లపురెడ్డి శిల్పరెడ్డి, కరెస్పాండంట్ మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చదువుతో పాటు కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వినయం, విజ్ఞానము, విచక్షణతో కూడిన చదువు జి.డి.ఆర్ పాఠశాలలో నేర్పిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోషకులు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజులపాలెం గ్రామ ప్రజల ఆవేదన



మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:

ఏన్కూరు మండలం హిమాం నగర్ గ్రామ పంచాయతీలోని రాజులపాలెం గ్రామ ప్రజలు మట్టి రోడ్డు సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, రాజులపాలెం నుంచి నాచార గ్రామంలోని శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లేందుకు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న మట్టి రోడ్డు ఉంది. ఈ రోడ్డు పరిస్థితి దయనీయంగా ఉండటంతో ప్రయాణం కష్టతరంగా మారింది. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దేవాలయానికి వెళ్లాలంటే 10 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని, మా బాధలను అర్థం చేసుకొని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలి అని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు. లేనియెడల ఈ నెల 15వ తారీఖున ఏన్కూరు సెంటర్‌లో ధర్నా నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ ను ఆకస్మికంగా సందర్శించిన డీజీయి కృష్ణారావు




మనప్రగతి న్యూస్/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :

విద్యా సంవత్సరం ప్రారంభం రోజున మర్కుక్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ఒక జత యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేశారు. సందర్భంగా డీజీయి కృష్ణారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం రోజున నోటు పుస్తకాలు పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ చేస్తున్నానని విద్యార్థిని విద్యార్థులందరూ విద్యా విషయక అంశాలపై దృష్టి సారించాలని, ఉత్తమ ఫలితాల సాధనకు ప్రారంభం నుండి పథకం ప్రకారం కృషి చేయాలని కోరారు. కమ్యూనిటీ మొబైల్ జేషన్ ఆఫీసర్ రంగనాథ్, మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ అకడ మిక్స్ లో ముందంజలో ఉందంటూ ఇంకా ఈ అకడమిక్ ఇయర్లో ఇంకా పురోగతి సాధించాలని కోరారు. మండల విద్యాధికారి వెంకట్రాములు, మాట్లాడుతూ విద్యార్థుల విద్యార్థులందరికీ నూతన విద్యా సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ బడిబాటను విజయవంతం చేస్తూ అధిక ఎన్రోల్మెంట్ కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు శ్రీనివాసరావు,పాఠశాల ఉపాధ్యాయులు , భూజాత, వందన, రమేష్ పద్మా రెడ్డి, రమణారావు ,గణేష్, సిద్దయ్య, పియిటీ స్వామి సిఆర్పి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ

**విద్యార్థులకు అందజేసిన ఏఎంసీ డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు**



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

తెలంగాణ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం జూన్ 12 నుండి విద్యాలయాలు పునః ప్రారంభమయ్యాయి.పాఠశాలలు ప్రారంభించడంతో యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఏఎంసి డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు అదే గ్రామంలో పాత యర్రబోయినపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులకు ఎంపీపీఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వేదగిరి అశోక్, గుగులోత్ తిరుపతమ్మ సమక్షంలో సుమారు 25 మందికి నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిళ్లు, పలకలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల మాట వింటూ ప్రతిరోజూ స్కూలుకి రావాలని అదేవిధంగా ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని గుర్తుపెట్టుకొని సక్రమంగా చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని, ప్రైవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలే మిన్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రూ అర్జునరావు, నల్లగట్ల పుల్లయ్య, సొసైటీ డైరెక్టర్ బండి శ్రీనివాసరావు, గూడ జోజి, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలు పునఃప్రారంభం...బడి గంట మోగింది

మనప్రగతి న్యూస్/శంకరపట్నం:



రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు బడి గంట మోగింది.శంకరపట్నం మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు గురువారం పునః ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన వసతులు కల్పించి పునః ప్రారంభం రోజునే ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,యూనిఫామ్స్ అందించారు.మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ల లతో విద్య వారాహి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే కార్యక్రమం ముగిసింది.ఏరడపల్లి, కొత్తగట్టు పాఠశాలలో మామిడి తోరణాలతో,రంగవల్లులతో విద్యార్థులకు స్వాగతం పలికారు.పలు ప్రాథమిక పాఠశాలు,జడ్పీహెచ్ఎస్ లో మెరుగైన వసతులు కరువయ్యాయని విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు.మండల అధికారులు చొరవ చూపి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లిదండ్రులు కోరారు.

# 11 సంవత్సరాల నరేంద్ర మోడీ సుపరిపాలన

**- ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు.**

**- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సి. ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాప్రా ఎల్లారెడ్డి గూడా మల్లారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటువంటి 11 సంవత్సరాల నరేంద్ర మోడీ సుపరిపాలన అనే అంశం పైన ప్రెస్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి విచ్చేసి ఈ 11 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సాధించినటువంటి అనేక విషయాలను అదేవిధంగా మన తెలంగాణకు ఈ 11 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల మరియు వివిధ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉండిందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా "వన్ నేషన్ వన్ ట్యాక్స్" లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82% వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు " కిసాన్ సమ్మాన్ నిధి " ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రైక్, పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, బీజేపీ సినియర్ నాయకులు మరి మోహన్ రెడ్డి, రమేష్ యాదవ్, సూదుగు మహేంద్ర రెడ్డి, నాదం, రజినీకాంత్ రెడ్డి, %శీ% లక్ష్మణ్ గౌడ్, బీజేపీనాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మనప్రగతి న్యూస్/శంకరపట్నం:



శంకరపట్నం మండలం మొలంగూరు సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది.మొలంగూర్ సబ్ స్టేషన్ లో 33/11 కేవీ విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా ఉదయం 11:00 నుంచి 02:30 వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రఘు తెలిపారు. మొలంగూరు, మొలంగూర్ ఇండస్ట్రియల్ ఏరియా, చింతలపల్లి,నల్ల వెంకయ్య పల్లి,గుడాటిపల్లి గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

# సమాచార హక్కు కమీషనర్ రాకతో పరిష్కారం లభించేనా

**మేధావులు, విశ్లేషకులు అభిప్రాయం**

మన ప్రగతి న్యూస్/నాగార్జున సాగర్ ప్రతినిధి

ప్రభుత్వం యొక్క పార దర్శకతను ప్రజలకు తెలిసే అవకాశం కల్పించాలని ప్రభుత్వం ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని ఉదేశ్యం తో 2005 సమాచార హక్కు చట్టం ను అమల్లోకి తేవటం జరిగింది, సమాచారాన్ని కోరిన వ్యక్తికి అప్పిలేటి అధికారులు సరైన సమాధానం ఇవ్వకుండా బుట్ట దాఖలు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటనలు అనేకం జరిగిన విషయాలు అందరికి తెలిసిన విషయమే, అయితే ఇప్పటి నుంచి ఇలాంటి పరిస్థితులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చీఫ్ ఇన్ఫర్మేషన్ కమీషనర్ యొక్క నియామాకంతో కార్యకలాపాలు క్రియాశీలం కాబోతున్నాయి ప్రధాన సమాచార అధికారితో పాటు ఐదు మంది కమిషనర్లను ప్రభుత్వం నియమించింది. ప్రతి రోజూ 100 అప్పిళ్ళ ను పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని పాత కమీషన్ తీసుకున్న తీసుకున్న నిర్ణయాలు ఏ విధంగా అమలు జరిగాయన్న దాని పై సమీక్ష ప్రజాసంబందా ల అధికారుల( పిఐవో) వివరాలను పురోగతి లాంటి కార్యకలాపాలను త్వరగా పూర్తి చేయాలని యోచిస్తున్నట్లు గా సమాచారం,అంతే కాకుండా చట్టాన్ని ఉల్లంఘిస్తూ తరుచుగా సమాచారం కావాలని ఇవ్వకుండా ఇబ్బంది పెట్టే అధికారుల మీద దృష్టి పెట్టాలని అన్ని ప్రభుత్వ శాఖల యందు విభాగాల వారిగా ప్రజా సంబంధాల అధికారుల,సహయ ప్రజా సంబంధాల అధికారుల పూర్తి వివరాలను వెబ్ సైట్ లో పొందుపరిచే విధంగా కమీషన్ చర్యలు తీసుకుంటుందని తెలుస్తూంది, అంతేకాకుండా వేలకు పైగా మొదటి అప్పిలేట్ అధికారుల దగ్గర అప్పిళ్ళు పెండింగ్ లోనే ఉన్నాయని దిగువ స్థాయి అధికారులు సమాచారం ఇవ్వకపోవడం అప్పిలేట్ అధారిటి దగ్గరకు వెళ్ళిన తర్వాత కూడా సమాచారం లభించకపోవడంతో నిరాశకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయని అలాంటి అధికారుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమీషన్ ను ఆశ్రయించే అధికారాన్ని చట్టం కల్పించింది.ఇన్ని రోజులు కమీషన్ వద్ధ కు అప్పీళ్ళు వస్తున్నా పరిష్కరించేందుకు కమీషనర్ లేక అనేకం అప్పీళ్ళు వస్తున్నా పూర్తి స్థాయిలో పెండింగ్ లో ఉన్నాయి ప్రధాన సమాచార అధికారి నియామాకం వలన పెండింగ్ లో ఉన్న అప్పీళ్ళ ను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర లో సమాచార హక్కు చట్టం ను కమీషన్ పకడ్బందీగా అమలు చేస్తుందని సంఘ సంస్కర్తలు, విశ్లేషకులు ఆశాభావం ను వ్యక్తం చేస్తున్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం



మన ప్రగతి న్యూస్/ పిట్లం:

సిద్దాపూర్ గ్రామంలో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్ రావు అన్నారు. ఆయన గురువారం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు శేషు వర్ధన్ రావు, పంచాయతీ సెక్రెటరీ సమద్, గ్రామ పెద్దలు జిపి సిబ్బంది పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో భాగంగా

● ఐటిసి కంపెనీ లో మొక్కలు నాటిన కలెక్టర్ రాహుల్ రాజ్.



మన ప్రగతి న్యూస్ /నర్సాపూర్ ప్రతినిధి.

పచదనంతోనే పర్యావరణం పరిరక్షించబడుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం మనోహరబాద్ మండలంలో పర్యటించి దండుపల్లి శివారులోని ఐటిసి కంపెనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వనమహోత్సవ కార్యక్రమంగా అమలు చేయాలని కలెక్టర్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం మేరకు పనిచేయాలి అని తెలిపారు. చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో అన్ని రకాల డిపార్మెంట్లు పాల్గొనాలన్నారు. చెట్లు నరికితే కటిన చర్యలు తప్పవు అని రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వనమహోత్సవ కార్యక్రమంగా అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మనోహరబాద్ మండల పరిధిలోని ఐటీసీ పరిశ్రమలో 1000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , డీఎఫ్ఓ జోజితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవంలో అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక ప్రాంతాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో భాగం కావాలని సూచించారు. చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కటినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సదరు అధికారులు పట్టించుకోకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు ,ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి, మరియు మనోహరాబాద్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి , ఎంపిడివో మనోహరాబాద్ కృష్ణమూర్తి, తూప్రాన్ ఎంపిడివో శేషాద్రి, మనోహరాబాద్ ఎం.పి.ఓ శ్రీనివాసరెడ్డి, మనోహరాబాద్ ఏపీవో ఆదినారాయణ, ఐటీసీ పరిశ్రమ యజమానులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం



మన ప్రగతి న్యూస్/ఖమ్మం జిల్లా స్టాపర్

అంగనవాడి కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం అమ్మ మాట - అంగనవాడి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పిల్లల భవిష్యత్తుకి వారి అభ్యున్నతికి అంగన్వాడీ టీచర్లు ఆయాలు బాసటగా నిలవాలని గురువారం కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో 10,12 అంగనవాడి సెంటర్లను సందర్శించిన సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ సునీత, ఎంపీడీవో చంద్రశేఖర్ ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల వయసు గల పిల్లలను గుర్తించి అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా చూడాలని తెలిపారు. అంగన్వాడీల ద్వారా నిర్వహించే కార్యక్రమాలను, ఏర్పాటుచేసిన పుస్తకాలను పరిశీలించారు. అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమం ద్వారా పిల్లల పేర్లు నమోదు చేయాలని తెలిపారు. ప్రధానంగా పిల్లల తల్లిదండ్రులకు ఫ్రీస్కూల్ విధానం ప్రాధాన్యత తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ రత్తమ్మ, సూపర్వైజర్ సంధ్యారాణి, టీచర్లు రాజకుమారి,సావిత్రి, ఆయాలు రేణుక, మౌనిక, అంగన్వాడి పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే మట్టా దంపతులు దిగ్భ్రాంతి



మన ప్రగతి న్యూస్/ఖమ్మం జిల్లా స్టాపర్

గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం జనావాసాలపై కుప్పకూలిన ఘటన తన హృదయాన్ని కలిచివేసిందన్నారు.విమాన ప్రమాదంలో ప్రయాణికులు,స్థానికులు, మెడికోలు మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ విషాదాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు లభించాలని ప్రార్థించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అర్బన్ కాలనిలో విపరీతంగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించాలి

●-షేక్ రియాజ్ డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో మొన్న కురిసిన అకాల వర్షాల వల్ల విపరీతంగ పెరిగిన పిచ్చిచెట్లను తొలిగించి సానిటేషన్ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు షేక్ రియాజ్ మాట్లాడుతూ అర్బన్ కాలనిలో వర్షాల కారణంగ విపరితంగ పిచ్చి చెట్లు పెరిగాయని దీనివలన పాములు,తేల్లు జనవాసాల మధ్య వస్తున్నాయని దీనివలన కాలనీ ప్రజలు తీవ్ర బయందోలనకు గురైతున్నారు.అలాగే క్రిమి కీటకాలు,దోమలు పెరిగి అక్కడ నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులకు గురైతున్నారని వెంటనే చెట్లను తొలిగించి షానిటేషన్ పనులు చేయాలని భువనగిరి మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే స్పందిచిన కమిషనర్ చెట్లను తొలిగించి,సానిటేషన్ పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాధారపు తరుణ్,ఎండి సాజిద్,సాయి,సాగర్,టి.హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన టంటం నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.నిరుపేదైనా మృతురాలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ తన వంతు సహాయంగా రూ.5,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా మాజీ వార్డ్ సభ్యులు సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ రూ.2,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రక్తని కృష్ణ,అంబటి చంద్రయ్య,సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,తిరుపెల్లి ఎల్లేష్,టంటం యాదగిరి,మేకల మల్లేష్,బుయ్య బస్వయ్య,సిల్వరి రమేష్,టంటం శ్రీను,టంటం యాదగిరి,తిరుపెల్లి శ్రీను,టంటం శివ,అంబటి రాజు,అంబటి మహేష్,గోలనకొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుతో పాడి గేదె మృతి..

●రైతుకు రూ.50 వేల నష్టం..

●నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవా లని ప్రభుత్వానికి మొరపెట్టు కుంటున్న రైతు..



మన ప్రగతి న్యూస్/మొగుళ్ళపల్లి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ల పల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన రైతు డ్యాగ రమేష్ పాడి గేదె పిడుగుపాటుకు గురై మృతి చెందడం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మొట్లపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల శివారులోని వెనుకాల పొలం భూమిలో గడ్డి మేత మేస్తుండగా పిడుగు పడటంతో ఆ పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని, రైతుకు సుమారుగా రూ.50 వేల నష్టం జరిగినట్లు రైతు కన్నీటి పర్యం తమయ్యాడు. తక్షణమే ప్రభుత్వం నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని రైతు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నాడు.

# ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి

మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్




ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి నీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నియమించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 36 మంది కలెక్టర్లకు జరిగిన బదిలీలలో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు ఫుల్ అడిషనల్ చార్జ్ ఇచ్చి రాష్ట్ర సివిల్ సప్లై జాయింట్ సెక్రటరీగా బదిలీ చేయటం జరిగింది. 2018 బ్యాచ్ కి చెందిన అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ అధికారి, 2017 లో సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ యుపిఎస్సి లో ఆల్ ఇండియా ర్యాంక్ 1 సాధించాడు. 2018 లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేసి ఆ తర్వాత 2021లో భద్రాద్రి జిల్లా కలెక్టర్ గా, 2023 లో హైదరాబాద్ కలెక్టర్ గా నియమితుడయ్యాడు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా పనిచేశారు.

# జమ్మికుంటలో దాడి ఘటన ఒకరి తలకు గాయాలు..



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణంలో దాడి ఘటన జరిగింది. స్థానిక కసుబోజుల వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న బుధవారం అర్ధరాత్రి ఇంటికి వెళ్లిన దేశిని కోటేశ్వర్ అలియాస్ కోటి అనే వ్యక్తి, రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు. తిరస్కరించడంతో కోటి కర్రతో వెంకన్న తలపై దాడి చేసి గాయపర్చినట్టు సమాచారం. ఇందులో మరో గుర్తు తెలియని వ్యక్తి వెంకన్న చేతులను పట్టుకున్నాడని, దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వెంకన్న భార్యపై కూడా కోటి కర్రతో దాడి చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# టీవీఎస్ ఎక్సెల్ ఢీ కొట్టిన కారు.. మహిళా మృతి

మనప్రగతి న్యూస్/శంకరపట్నం:

శంకరపట్నం మండలం కాచాపూర్- ఆముదాలపల్లి మార్గమధ్యంలో గుర్తుతెలియని కారు ఢీ కొట్టి మహిళా మృతి చెందింది. వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన తాడికొండ రామస్వామి భార్య పుష్పలీలతో కలిసి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై హుజురాబాద్ ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమీప బంధువులను చూడడానికి వెళ్తున్నారు.శంకరపట్నం మండలం కాచాపూర్ మార్గమధ్యంలో గుర్తుతెలియని కారు ఎదురుగా ఢీకొట్టడంతో పుష్పలీల అక్కడికక్కడే మృతి చెందగా,రామస్వామికి తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు పోలీసులకు 108కి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న కేశవపట్నం ఎస్సై రవి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకునే వివరాలు నమోదు చేసుకున్నారు.108 సిబ్బంది రామస్వామి కి ప్రధమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.పుష్పలీల మృతదేహాన్ని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.యాక్సిడెంట్ చేసిన కారు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు ఎస్సై రవి తెలిపారు.

# నిషేధిత పత్తి విత్తనాలు లభ్యం..

●- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు..






మనప్రగతి న్యూస్/చిట్యాల:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నైన్ పాక, కుమ్మరి పల్లి గ్రామాలలో గురు వారం చిట్యాల ఎస్ఐ. జి. శ్రవణ్ కుమార్, చిట్యాల ఏఓ. శ్రీనివాస్ రెడ్డి ఏకకాలంలో సోదాలు నిర్వ హించగా.. కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన బిక్కనూరు విజయ్, నైన్ పాక గ్రామానికి చెందిన సంఘ కుమార్ దగ్గర తెలంగాణ రాష్ట్రంలో సేద్యం చేయడానికి అనుమతి లేని పత్తి గింజలు ఆర్కాట్-999 బిజీ5 కి చెందిన 32 ప్యాకెట్లు,ద క్యాపిట ల్ పింక్ గార్డ్ 5జి ఆరు ప్యాకెట్లు వాటి విలువ సుమారు 38,000 లభించగా.. చిట్యాల ఏఓ శ్రీనివాస్ రెడ్డి సదరు వ్యక్తులపై దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ. శ్రవణ్ కుమార్ తెలిపారు.

# కంచయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాజు



మన ప్రగతి న్యూస్,/ చెన్నారావుపేట

చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన కంచ కట్టయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.. కట్టయ్య సోదరుడు ప్రొఫెసర్ ప్రపంచ మేధావి జనగణన కుల గణన కమిటీ జాతీయ వైస్ చైర్మన్ కంచ ఐలయ్య తో కలిసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు, గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ గొల్ల కురుమలను చైతన్య పరుస్తూ అణగారిన కులాల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న.. కంచ ఐలయ్య సోదరుడి దశదినకర్మ ఈనెల 16న పాపాయిపేటలో నిర్వహించడం జరుగుతుందని.. కంచ కటయ్య 40 సంవత్సరాలుగా సైన్స్ ఆధారంగా బతికిన విధానాన్ని వివరించడం జరుగుతుందని అన్నారు.. ఇట్టి కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ బీసీ మేధావులు, గొల్ల కురుమ మేధావులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి పవర్ అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్, బీసీ పవర్ మండల నాయకులు రమేష్ యాదవ్, రైతు సంఘం మండల నాయకులు అబ్బదాసి సదాకర్, తదితరులు పాల్గొన్నారు